VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర

సంవత్సరం 21

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు 44–00	....	రు 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	..	5–00

సంపుటి 20 సంచిక 36 | విజయవాడ 14-5-1970 గురువారం | 6 పేజీలు 12 పై.

18 మంది రక్షణశాఖ ఉద్యోగుల అరెస్టు

న్యూఢిల్లీ మే 13

రక్షణశాఖరహస్యాలను బయటకు వెల్లడించారనేఆరోపణపై 18 మంది రక్షణశాఖ ఆఫీసర్లను ఉద్యోగులను గత మూడుసంవత్సరాలలో అరెస్టుచేయడం జరిగిందని మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు

రెండు చైనాల సిద్ధాంతానికి భారత్ వ్యతిరేకత

తైవాన్‌ను గుర్తించే ప్రశ్న లేదని లోక్‌సభలో విదేశాంగమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ మే 13

తైవాన్‌ను గుర్తించే ప్రశ్న లేదని, రెండుచైనాల సిద్ధాంతం పట్ల భారతదేశానికి విశ్వాసంలేదని విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోక్‌సభలో స్పష్టంగా చెప్పారు

ప్రజా చైనా, తైవాన్ ప్రభుత్వాలను రెండింటినీ గుర్తించే సమస్యగూడలేదని ఆయన చెప్పారు

ప్రజా చైనా ప్రభుత్వాన్ని గుర్తించడమే భారత ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు. తైవాన్, చైనాకు చెందుతుందని భారత దేశం విశ్వసిస్తున్నదన్నారు

ఈ విషయాన్ని గూర్చి లోక్‌సభ దాదాపు 35 నిమిషాలు చర్చ జరిపింది

చైనావల్ల భారతదేశం తన విధానాన్ని మార్చుకోవాలని జనసంఘ్ స్వతంత్రపార్టీ కొందరు కాంగ్రెసు సభ్యులు డిమాండ్ చేశారు

"మనం పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించాం చైనాతోగల సంబంధాలు ఇప్పుడు బాగుండక పోవచ్చు భవిష్యత్తులో సంబంధాలు మెరుగు పడవచ్చు సంబంధాలు ప్రస్తుతం బాగుండనంత మాత్రంచేత తైవాన్‌నే అసలు చైనాగా ఎందుకు గుర్తించాలో నాకర్థంగావటంలేదు'అని ఆయన స్పష్టంగా చెప్పారు

ఐక్య రాజ్యసమితిలో చైనా ప్రాతినిధ్య సమస్యగూర్చిభారతదేశం ఎందుకుమాట్లాడలేదో చెప్పవలసిందిని శ్రీయుతులు పి సి సాయుడు కె యల్ గుప్తా రణధీర్‌సింగ్, శ్రీ రామసేవక్ యాదవ్‌లు ప్రశ్నించారు,

పార్మోజాతో జనీవా దౌత్య ఉద్యోగం స్థాయి సంబంధాలు పెట్టుకొనవలసిందని జనసంఘ్, స్వతంత్రపార్టీ నాయకులు కోరారు

శ్రీ దినేష్‌సింగ్ యీ కోర్కెను తిరస్కరించారు.

ప్రయాణ సౌకర్యాల విషయంలో దక్షిణ ఆఫ్రికా, పోర్చుగల్ పాకిస్తాన్ దేశంతో పాటు తైవాన్‌ను ఎందుకు జరచేయాలని కొందరు సభ్యులు ప్రశ్నించారు

తైవాన్ పట్ల విపక్ష చూపడంలేదని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు అయితే తైవాన్ పాసుపోర్టులను భారత ప్రభుత్వం గుర్తించడంలేదని, తైవాన్ గూడ భారత పాసుపోర్టులను గుర్తించడంలేదన్నారు

తైవాన్ యాత్రికులు భారత దేశానికి రావటానికి ఇబ్బందులు లేవన్నారు, అప్లికేషన్ పై విచారణ పొంది వారు భారత దేశానికి రావచ్చున్నారు ఈ విషయమై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి కొందరు పార్లమెంటు సభ్యులు ఒక మెమోరాండాన్ని సమర్పించారన్నారు.

ఐక్యరాజ్యసమితిలో పార్మోజాకు సభ్యత్వం వుందని, అందుచేత దానినే గుర్తించాలని కొందరు సభ్యులు కోరారు

ఐక్యరాజ్య సమితిలో పార్మోజా సభ్యత్వం ప్రజా చైనాకు చెందాలని భారత దేశం పూర్తిగా విశ్వసిస్తున్నదని శ్రీ దినేష్ సింగ్ అన్నారు.

"ఎవరైనా తైవాన్‌ను గుర్తించవచ్చు కాని మనం ప్రజా చైనా ప్రభుత్వాన్నేగుర్తించాం మన విధానాన్ని మార్చే ప్రశ్నలేదు' అని ఆయన అన్నారు.

కంపెనీ పదవులకు డాక్టర్ సారాభాయ్ రాజీనామా

న్యూఢిల్లీ, మే 13

డాక్టర్ సారాభాయ్ 1966 లో అణుశక్తి కమిషన్ చైర్మన్ పదవి స్వీకరించినే, సారాభాయ్ గ్రూప్ కంపెనీలలో ఆయన అంతకు మునుపులాగ్గి పదవులకు రాజీనామా ఇచ్చారని రక్షణశాఖమంత్రి శ్రీస్వరణ్‌సింగ్ నేడులోక్‌సభలో ప్రకటించారు

ఆ కంపెనీలలో ఒక మామూలు వాటాదారునిగా తప్ప డాక్టర్ సారాభాయ్‌కి ఆ కంపెనీలపట్ల ప్రత్యేక శ్రద్ధ ఏదీలేదని కూడా శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

కాంబోడియాకు నడు!

సైనిక సలహాదార్లతో మాత్రమే నిక్సన్ సంప్రదిస్తున్నాడు -వార్త

—By Agreement with Sankar's weekly

ఇజ్రాయిల్‌కు భద్రతాసంఘం ఆదేశం

లెబనాన్‌నుండి సైన్యాలను ఉపసంహరించవలసిందిగా

న్యూ యార్క్, మే 13 (యు. పి.)

లెబనాన్ విజ్ఞప్తి ననుసరించి సమావేశమైన భద్రతా సంఘం లెబనాన్ భూభాగం నుండి ఇజ్రాయిలీ సాయుధ సేనలన్నీ తక్షణం ఉపసంహరించవలసిందిగా అన్న స్పెయిన్ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది,

స్పానిష్ రాయబారి జైమ్‌డి పినిస్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానం తాత్కాలికమైనదిగా పేర్కొన్నాడు

లెబనాన్ అగ్నేయభాగంలోని అరబ్ గెరిల్లా స్థావరాలపై తాము దాడి చేయవలసిన స్థితి ఏర్పడిందని ఇజ్రాయిల్ భద్రతా సంఘానికి చెప్పింది

ఇజ్రాయిల్ రాయబారి జోసఫ్ టెకోహ ఈ ప్రకటన చేశారు అయితే స్పెయిన్ జాంబియా రాయబారులు లెబనాన్ భూభాగం నుండి ఇజ్రాయిల్ సేనలు వైదొలగాలన్న తీర్మానాన్ని ఆమోదించాలని పట్టుబట్టారు

ఎటువంటి చర్చ లేకుండా దీనిపై ఓటింగ్ తీసుకోవాలని స్పెయిన్ రాయబారి కోరారు ఓటింగ్‌కుముందుగా మాట్లాడటానికి అవకాశమివ్వాలని ఇజ్రాయిల్ రాయబారి కోరారు

ఇజ్రాయిల్‌పై రాజకీయ, ఆర్థిక సైనిక ఆంక్షలు విధిస్తూ ఇజ్రాయిల్ చర్యలను ఖండించాలని లెబనాన్ కోరింది

ఇజ్రాయిల్ సైనిక ప్రకటనను వదువుతూ టెకోహ ఇలా చెప్పారు 'దాడి పూర్తి అయింది మా సైన్యాలు ఆ ప్రాంతం విడిచి వెళ్లాయి. ఆక్రమాలను చుట్టుముట్టాడం ఛేదరిస్తులను కనుగొన్నారు ఏడుగురు ఇజ్రాయిల్ సైనికులు స్వల్పంగా గాయపడ్డారు

లెబనాన్ అభ్యర్థనపై భద్రతా సంఘం 21 05 గంటలకు సమావేశమైంది ఇజ్రాయిల్ కూడా ఈ సమావేశం ఏర్పాటును కోరింది

లెబనాన్ రాయబారి ఎడ్వర్డ్ ఘోస్ మాట్లాడిన అనంతరం బి రాస్ ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఒక ప్రకటన చేస్తూ 40 ఇజ్రాయిల్ సాయుధులు లెబనాన్‌లో ప్రవేశించాయని, పోరాటం కొనసాగుతున్నదని, మధ్యప్రాచ్యంలోని ఐ.రా.స అధికారి తెలిపారని చెప్పాడు

గెరిల్లాలు ప్రధానంగా లెబనాన్‌నుండే దాడులు జరుపుతున్నందున ఈ దౌర్జన్యం చేసుకోవలసి వచ్చిందని ఈ దాడి లెబనాన్ సైన్యానికి ప్రజలకు వ్యతిరేకంగా కాదని ఇజ్రాయిల్ ప్రతినిధి చెప్పారు

అగ్నేయ లెబనాన్‌లో తీవ్రపోరాటం జరుగుతున్నదని పెద్దఎత్తున నష్టం వాటిలిందని లెబనాన్ ప్రతినిధి చెప్పాడు,

ఇజ్రాయిల్ విమానాలు పొరప్రాంతాలపై కూడా దాడులు జరిపాయన్నారు లెబనాన్ సైనిక స్థావరాలపై దాడులు జరపడంతో లెబనాన్ సైనికులు పోరాటంలోకి దిగవలసి వచ్చిందని ఆయన తెలిపారు

స్పెయిన్ తీర్మానాలను ఆమోదించడానికి ముందుగా రెండు సవరణలు భద్రతాసంఘం తిరస్కరించింది ఆ ప్రాంతంలో సైనిక దళాలన్నింటినీ తక్షణం రద్దు చేయాలని అమెరికా రాయబారి ప్రతిపాదించిన సవరణ వాటిలో ఒకటి ఇది గెరిల్లాకార్యకలాపాలను పరోక్షంగా ప్రస్తావించడమే

లెబనాన్‌లో ఇజ్రాయిల్ దురాక్రమణ'కు స్వస్తిచెప్పాలని సోవియట్ డిప్యూటీ విదేశాంగమంత్రి జాకబ్ మాలిక్ ప్రతిపాదించినది రెండవ సవరణ,

అమెరికన్ సవరణకు అమెరికా, బ్రిటన్ లే ఓటుచేశాయి మిగతా సభ్యదేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు

మాలిక్ సవరణకు సోవియట్, పోలెండ్, సిరియాలు ఓటుచేశాయి మిగతా సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు

టాస్ విమర్శ

లెబనాన్‌పై దాడి ద్వారా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతను పెంచినది ఇజ్రాయిల్, దాని మిత్రులు అమెరికాయేనని సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ విమర్శించింది

లెబనాన్‌పై తమ అభిప్రాయాలను రుద్దడానికి తలపెట్టిన దెబ్బలింపులు విఫలం కావడంతో ఈ దురాక్రమణ చర్యకు ఇజ్రాయిల్ తలపడిందని టాస్ వ్యాఖ్యానించింది

తొలివార్తలు 2 వ పేజీలో

ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు రాష్ట్రపతి గిరి వ్యతిరేకత

నడిపార్థ్, మే 12 శ్రీకృష్ణుని విగ్రహాన్ని, కాలువను బహూకరించి దేశం సౌభాగ్యవంతం కావాలంటే ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ఎదుర్కొనవలసిన రాష్ట్రపతి శ్రీ వి వి గిరి నేడిక్కడ ఉద్ఘాటించారు

సింధీకేటు బ్యాంకు ఏర్పాటుచేసిన విందు సందర్భంగా శ్రీ గిరి ప్రసంగిస్తూ, జాతీయ సమైక్యత ప్రాధాన్యతను గురించి నొక్కి వక్కాణించారు, స్వవిషయాలకన్నా దేశాన్ని గురించి ముందుగా యోచించాలని, దేశ ప్రయోజనాలు అన్నింటికన్నా ముఖ్యమైనవిగా భావించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

అంతకు ముందు శ్రీ గిరి వుడిపికి వచ్చినపుడు ఆయనకు ఘన స్వాగతం యివ్వబడింది

శ్రీ గిరి శ్రీకృష్ణదేవాలయాన్ని సందర్శించటానికి వచ్చినపుడు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం చెప్పారు

శ్రీ గిరికి గందవు తక్కపై చెక్కబడిన సామాన్య మానవులను అందుబాటులో వుండే విధంగా వైద్య వసతులను రూపొందించాలని శ్రీ గిరి పేర్కొన్నారు ఆరోగ్యాన్ని కాపాడుకోవటం ప్రతి వ్యక్తి ప్రాథమిక అవసరమని, అందువల్ల ప్రతి ఒక్కరికీ వైద్య సహాయం అందేవిధంగా చూడాలని అన్నారు

తన్తూరిపా అస్పత్రిలో కొత్తగా బెడ్ పేషెంట్ వార్డుకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ గిరి పై విధంగా తెలియ చేశారు

సౌభాగ్యవంతమైన జీవితం కావాలని దీక్ష ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వారిని సంతృప్తి పరచటం అవసరమని తెలియచేశారు ఆరోగ్య సమస్య చాలా ప్రధానమైనదని అందుచేత వైద్య వసతికాలను రూపొందించే టప్పుడు సామాన్య మానవుని ప్రయోజనాలను దృష్టిలో వుంచుకోవాలని అన్నారు.

వైద్య సహాయ కార్యక్రమాలకు సహకార కృషి ప్రాధాన్యతను గురించి తెలియచేస్తూ బెంగుళూరు, ముద్రాసువంటి ప్రదేశాలలో సహకార ప్రాతిపదికపై నిర్వహించబడే వైద్య కేంద్రాలు అభివృద్ధి చెందుతుండటం పట్లహర్షాన్ని వెల్లడించారు

'పొరపాటు దొర్లింది' లోక్‌సభలో మంత్రి అంగీకారం

న్యూఢిల్లీ మే 13

ముస్లింల వారసత్వ చట్టాన్ని పునరుద్ధరించే విషయాన్ని ఎరిగించేందుకు ఒక కమిషన్‌ను నియమించవలసిందిగా శ్రీకన్వర్ లాల్‌గుప్తా చేసిన సూచనను ఆమోదించినట్లు యిటీవల లోక్‌సభలో చేసిన ప్రకటనపై న్యాయశాఖ మంత్రి శ్రీ ఏ గోవిందమీనన్ నేడు స్పష్టీకరిస్తూ ఒక ప్రకటన జేశారు

మే 5 వ తేదీన శ్రీ కన్వర్ లాల్ గుప్తా చేసిన అనుబంధ ప్రశ్నకు సమాధానంయిస్తూ, తాను పొరపాటుగా చెప్పినట్లు మంత్రి అన్నారు

గుప్తా చేసిన సూచన మేరకు చీఫ్‌జస్టిస్ హిదాయతుల్లా నాయకత్వాన కమిషన్‌ను నియమించేవిషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పడానికిబదులు పై విధంగాపొరబాటుగా చెప్పడం జరిగిందని అన్నారు.

పొరపాటు అని మీకు చెప్పిన అంతానికి వలువుడు సభ్యులు అభ్యంతరం వెలిబుచ్చారు, అనుబంధ ప్రశ్నలపై చర్చ సందర్భంగా వారు అభ్యంతరాలు తెలిపారు.

తాను చెప్పిన దాన్ని మంత్రి సరిచేసుకోరాదనీ, వాస్తవానికి విరుద్ధంగా చెప్పినట్లు మంత్రి అంగీకరించాలనీ జనసంఘ్ సీనియర్ సభ్యులు కోరారు.

భారత్-బర్మా సరిహద్దు సమస్య

దినేష్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మే 13

తనదిగా భారతభూభాగాన్ని బర్మా పేర్కొనలేదని విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోక్ సభలో సావధాన తీర్మానానికి జవాబుగా చెప్పారు

ఉభయదేశాల సర్వే పార్టీలలో సరిహద్దు విషయం కొద్దిపాటి బేధాభిప్రాయాలు వున్నాయనీ సరిహద్దు సంబంధాలు ఏడింటికి సంబంధించి ఈ వైరుధ్యాలు వున్నాయనీ, వివాదాస్పదమైన భూభాగం మూడు చదరపుమైళ్లు వుంటుందని ఆయన అన్నారు

సంయుక్త సరిహద్దు కమిషన్ ఈనెలా ఇరువైపు రంగూన్‌లో సమావేశమౌతుందని శ్రీ సింగ్ అన్నారు.

భారత్ భూభాగం దేనినికూడా ప్రభుత్వం వదులుకోదనీ, ఇదే సందర్భంలో ఇతర దేశాల సరిహద్దులను అతిక్రమింపదలచిలేదని ఆయన తెలిపారు.

రు 3.36 కోట్ల విలువగల పాదరక్షల ఎగుమతి

న్యూఢిల్లీ, మే 13

రు. 3 36 కోట్ల విలువచేసే పాదరక్షలను స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ విదేశాలకు ఎగుమతి చేసిందని విదేశ వాణిజ్య మంత్రి శ్రీ భగత్ నేడు లోక్‌సభలో సభ్యుని ప్రశ్నకు సమాధానమిచ్చారు

గత సంవత్సరం రు. 3 20 కోట్ల విలువగల పాదరక్షలుమాత్రమే ఎగుమతిఅయ్యాయి

మహారాష్ట్రలో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, మే 13

మతసరమైన హింసలు జరిగిన మహారాష్ట్రలోని భివాండి జరగాంలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ వారం చివరలో పర్యటిస్తారు

ప్రధాని బొంబాయికి శనివారం బయలుదేరి నేడుగా భివాండి వెళ్తారు మరునటిరోజు జరగాంలలో పర్యటించి ఆదే రాత్రి ఢిల్లీ బయలుదేరుతారు

ఇజ్రాయిల్‌కు భారీ నష్టాలు

అల్‌ఫతా ప్రకటన

కీరుట్, మే 13

నైరుతి లెబనాన్‌లో ఇజ్రాయిల్‌కు చెందిన ఏడుటాంకులు 12యుద్ధవాహనాలు, సైన్యాన్ని ధ్వంసం చేశామని అల్‌ఫతా పేర్కొన్నది

ఇవేకాకుండా ఒక హెలికాప్టరు, ఒక యుద్ధ విమానాన్ని కూల్చివేశామని అల్‌ఫతా నేడు విడుదల చేసిన ప్రకటనలో ఉంది

నైరుతి లెబనాన్ రంగంలో కమాండోలు ఇంకా పోరాటం కొనసాగిస్తున్నారని తెలిపింది

ఇజ్రాయిల్ పార ప్రాంతాలపై దాడులు సాగించిందని ప్రకటనలో విమర్శించింది

ఇజ్రాయిల్ దళాల ఉపసంహరణ

లెబనాన్ నుండి

బెర్‌అవీవ్ మే 13

లెబనాన్‌లోని అరబ్బు గెరిల్లా స్థావరాలపై రోజంతమానం భయంకరంగా దాడి జరిపిన అనంతరం ఇజ్రాయిల్ దళాలు నిన్న రాత్రి టాంకులను, పారాట్రూపర్లను ఉపసంహరించడం ప్రారంభించినట్లు ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి తెలిపారు అయితే భవిష్యత్తులో ఇంతకంటె భయంకరంగా దాడి జరుపుతామనికూడా హెచ్చరిక చేశారు.

దక్షిణ లెబనాన్ ప్రాంతంలో దాడిజరిపిన ఇజ్రాయిల్ సాయుధ దళంపై పాలస్తీనా గెరిల్లాలు దాడులుజరిపి, చాలామందిని చంపివేసినట్లు తెలిపాయి

గెరిల్లాలు లెబనాన్ సైన్యాలు మరియరంగులతోను భారీఫిరంగులతోనుఇజ్రాయిల్ సైనికులపై తీవ్రంగా కాల్పులు జరిపినట్లు అల్‌ఫతా ప్రతినిధి తెలిపారు

మార్టియర్ సాలాస్థావరంనుండి ఇజ్రాయిల్ సైనికులతో గెరిల్లాలు తీవ్ర పోరాటం జరిపిన అనంతరం గెంటివేసినట్లు తెలిపారు నిన్న మధ్యాహ్నం 40 టాంకులతో కూడిన పదయాన్ రక్షణ స్థావరాన్ని ఆక్రమించినట్లు తెలిపారు

తెలంగాణాకు ఉపరాష్ట్రం

రాజ్యసభలో శ్రీ రాజు వాదన

న్యూఢిల్లీ, మే 13

మేమూరియ వద్దతిలో, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ఉపరాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణా యునైటెడ్‌ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ వి, వి రాజు నేడు రాజ్యసభలో వాదించారు

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం డిమాండుకు సంబంధించినయిటీవలి పరిణామాలపై చర్చను ప్రారంభిస్తూ, తెలంగాణా ఉద్యమం ఆంధ్రులపై ద్వేషభావంతో కూడుకున్నదన్న వాదనను ఆయన తిరస్కరించారు

రాజకీయ స్వాతంత్రీకరణం, విద్యోగ సమస్య వెనుకబాటుతనం మొదలైన అన్యాయాలకు నిరసనగా లేవదీసిన ఉద్యమం-తెలంగాణా ఉద్యమంఅని శ్రీ రాజు చెప్పారు

దాదాపు గంటసేపు ప్రసంగించిన శ్రీ రాజు తమప్రసంగంలో నైజాంకాలంనాటి తెలంగాణా నుంచి 1956 న ఆంధ్రప్రదేశ్‌లో మిళితమైన తెలంగాణా వరకు తెలంగాణా చరిత్రను గూర్చి వివరించారు

తెలంగాణా ఉద్యమం పంకుచిత దృక్పథంతో కూడుకున్నది కాదనీ ఏ ఒక్కరినట్లా వ్యతిరేకభావంతో ఆ ఉద్యమాన్ని నడపడంలేదని శ్రీ రాజు ప్రసంగించారు

తెలంగాణా దేశానికి కడుపు వంటిది

భౌగోళికంగాగా చారిత్రకంగాగా హైదరాబాద్ - ఉత్తర, దక్షిణ భారతాల సంధ్య సంకేతలాగున్నదనీ దేహంలో కడుపు ఆక్రమించిన స్థానాన్ని దేశంలో హైదరాబాద్ ఆక్రమించినదని శ్రీ రాజు వాదించారు

అంతేకాక కడుపుకు ఏదైనా ప్రమాదం జరిగితే దేహం అంతా ఎలా దెబ్బతింటుందో అలాగే హైదరాబాదుకు జరిగే ప్రమాదం మొత్తం దేశాన్నే తల్కిందులు చేస్తుందని ఆయన అన్నారు

పెద్ద మనుషుల ఒప్పందం

భాషా ప్రాతిపదిక రాష్ట్రానికి వ్యతిరేకంగా కానీ, సరిహద్దు సమస్యకు వ్యతిరేకంగా కానీ తెలంగాణా ఆందోళనను తాము చేపట్టలేదని తెలుపుతూ 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సమయంలో కుదుర్చుకున్న పెద్దమనుషుల ఒప్పందాన్ని ఉల్లంఘించిన పరిణామంగానే యిప్పటి ఈ సమస్య ఉత్పన్నమైందని శ్రీ రాజు చెప్పారు

శ్రీ రాజు రాష్ట్రంలో మంత్రిగా ఉండే వారిని కాబట్టి ఆ సమస్యలో ఆయనకు

(మిగతా 2 వ పేజీలో)

మత కలహాలపై చర్చ వాయిదా

న్యూఢిల్లీ మే 13 చేసిన హోం మంత్రి సభలో లేకపోవటం విచారకరమని, కమ్యూనిస్టుప్రధాన మంత్రి అయిన సభలో వుండి వుండవలసిందని జనసంఘ్ సభ్యులు శ్రీ బలరాజ్ మధోక్ అన్నారు

ఈ సమస్యపై అర్థవంతమైన చర్చ జరగాలంటే హోంమంత్రి సభలో వుండడం అవసరమని కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ యస్ యమ్ బెనర్జీ తెలియచేశారు.

రాజ్యసభలో తెలంగాణా సమస్యపై చర్చ జరుగుతున్నందున హోంశాఖ స్టేట్ మంత్రి కూడా లోక్‌సభకు రాలేకపోయారని స్పీకర్ తెలియజేశారు

చర్చ సందర్భంగా వారిసుపురిలో ఎవరో ఒకరు సభలో వుండటం అవసరమని స్పీకర్ తెలియజేశారు శ్రీ ధావన్ రేపు సభకు హాజరు కాలేకపోయినట్లయితే సభకు హాజరు కావలసిందిగా స్టేట్‌మంత్రిని కోరడం జరుగుతుందని చెప్పారు

ప్రధానమైన సమస్యను చర్చిస్తున్నపుడు, ప్రధాని, హోం మంత్రి యిరువురూ సభలో వుండాలని శ్రీయస్ ఎ డాంగేడిమాండ్ చేశారు.

థానాలో తొమ్మిది గంటల కర్ఫ్యూ

బొంబాయి మే 13

థానాపట్టణం, కల్యాణ్, బద్లాంగ్, మతవాడి చుట్టుప్రక్కల ప్రాంతాలలో నేడు తొమ్మిదిగంటలపాటు కర్ఫ్యూవిధించబడింది

ఈ కర్ఫ్యూ రాత్రి 9 గంటలనుండి అమలులోకి వస్తుంది

ఉష్ణోగ్రత

విజయవాడ, మే, 13

విజయవాడలో ఈ రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు రికార్డయిన అత్యధిక ఉష్ణోగ్రత 109 4° ఫారన్ హీట్ వుంది

ఆర్. ఎస్. ఎస్‌ను నిషేధించాలి

ఎ. ఐ. సి. సి. ఉపసంఘం నోటు

న్యూఢిల్లీ, మే 13

ఆర్ ఎస్ ఎస్ మతతత్వ అర్థవైతిక సంస్థలను నిషేధించాలనీ, పాత్యపుస్తకాల నుండి మతపరమైన అంశాలను తొలగించాలని ఎ ఐ సి సి కి చెందిన మైనారిటీల యిబ్బందుల పరిశీలన ఉపసంఘం నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి సమర్పించిన నోట్‌లో పేర్కొన్నది

ఈ ఉపసంఘ ప్రతినిధివర్గం నేడు ప్రధానిని కలుసుకున్నది,

మత కల్లోలాలను నివారించటంలో విఫలులైనచో స్థానిక అధికారులదే బాధ్యతగా వుండాలని జాతీయ సమైక్యతా సంఘంచేసిన నిర్ణయాన్ని అమలు పెట్టాలని విఫలులైన అటువంటి అధికారులను సస్పెండుచేయటం గానీ, డిస్మిస్ చేయటంగానీ జరగాలని నోటులో వారు కోరారు

ఈ ప్రతినిధివర్గంలో శ్రీమతి సుభద్రా జోషి శ్రీయుతులు జియాల్‌సింగ్ హెన్రీ స్యామ్యూల్ అసద్ మసూనీ మస్తఫా అలీ ఖురేషీ, ప్రొఫెసర్ జియాద్ హసన్ పరుఖీ గోయల్, మీర్ మస్తాన్ అహ్మద్ వున్నారు.

వరదనిరోధక పథకాలకు రు. 185 కోట్లు

న్యూఢిల్లీ, మే 13

ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంనుంచి 1969 మార్చి వరకు, వరదనిరోధక పథకాలకు, ముంపునిరోధక పథకాలకు రు 185 45 కోట్లు మొత్తం ఖర్చు పెట్టబడిందని ఇరిగేషన్ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్దేశ్వర్ ప్రసాద్ నేడు లోక్‌సభలో సభ్యుడు అచ్యుత్‌రావ్‌సింగ్ ప్రశ్నకు సమాధానంగా తెలియ చేశారు

రాజమండ్రి పేపరు మిల్లు కార్మికుల సమ్మె కొనసాగింపు

రాజమండ్రి మే 13

సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకత్వాన రాజమండ్రి పేపరు మిల్లు కార్మికులు ప్రారంభించిన సమ్మె నేటికి మూడవరోజుకు చేరుకుంది నిన్న దాదాపు వేయి మంది కార్మికులు పట్టణ వీధులగుండా ప్రదర్శన జరిపారు.

డిమాండ్లతోకూడిన ప్లేకార్డులను చేబూని, వాడ పెద్దఎత్తున నినాదాలు చేశారు

ప్రదర్శన అనంతరం గోదావరి వద్ద బహిరంగసభ జరిగింది సభకు యం చంద్రశేఖరం అధ్యక్షత వహించారు శ్రీయుతులు చిట్టూరి ప్రకాశరావుచౌదరి డాక్టర్ శ్రీ కృష్ణమూర్తి పై వెంకన్నదొర, ముళ్ళపూడి సూర్యనారాయణ జి. యస్ దాలాజీదాస్, మేడూరి సాయి నారాయణ పాలాటి అప్పారావు బుధవరపు సూర్యనారాయణమూర్తి కార్మికుల కోర్కెలను గురించి ప్రసంగించారు

కార్మికుల న్యాయమైన కనీస కోర్కెలను అంగీకరించడానికి యాజమానులు ఏవిధంగా వ్యతిరేకిస్తున్నదీ వారు వివరించారు

సమ్మె ప్రశాంతంగా కొనసాగుతున్నది తమ కోర్కెలు నెరవేరేంతవరకు సమ్మెను కొనసాగించాలని కార్మికులు కృతనిశ్చయంతో వున్నారు

సంయుక్త కార్యాచరణ కమిటీ ఆంధ్ర పేపరుమిల్లు సిబ్బంది అసోసియేషన్, ఆంధ్ర పేపర్‌మిల్లు కార్మికుల యూనియన్, జాతీయ కార్మికుల యూనియన్ ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లులకు చెందిన కాగజ్ మిల్లు మజదూర్ సంఘం కలిసి ఏర్పాటు చేశాయి.

జంటనగరాలకు రు 10 కోట్లతో భూగర్భ విద్యుత్ బృహత్పథకం

హైదరాబాదు, మే 13

రు 10 కోట్ల ఖర్చుతో జంటనగరాలకు భూగర్భ విద్యుత్ సరఫరా బృహత్పథకాన్ని రాష్ట్ర విద్యుత్ బోర్డు రూపొందించింది,

కేబుల్స్ సాధనసంపత్తి కొరతవల్ల ఈ పథకం పూర్తికావటానికి ఎక్కువ వ్యవధి పట్టవచ్చునని విద్యుత్‌బోర్డు చైర్మన్ శ్రీ ఎ కృష్ణమూర్తి నేడు పత్రికలవారికి చెప్పారు

కేబుల్స్ వేసేందుకు గోతులు త్రవ్వే సందర్భంలో రాతిపొరలు తటస్థపడవచ్చునని యిటువంటి యిబ్బందులవల్ల పథకం త్వరగా పూర్తికాక పోవచ్చునని ఆయన అన్నాడు,

భూగర్భ కేబుల్స్‌వల్ల విద్యుత్ సరఫరాకు కలుగు విఘాతం వంతవింపదని ఆయన అన్నాడు.

కావలయును

ఇంగ్లీషు మీడియం తరగతుల విద్యార్థులకు బోధించుటకు అనుభవజ్ఞులైన లేడీ టీచర్సు కావలయును

కరస్పాండెంటు

ప్రగతి పబ్లిక్ ఇంగ్లీషు స్కూల్,

సూర్యారావుపేట విజయవాడ-2

ప్రగతి నికేతన్

ఫోన్ 1971

బాలబాలికల కాన్వెంటు స్కూలు,

సూర్యారావుపేట విజయవాడ-2

పునఃప్రారంభం 1970 జూన్ 11

* నర్సరీనుండి మెట్రిక్ వరకు కలదు
* 1 వ తరగతినుండి 7 వ తరగతి వరకు గవర్నమెంటు వారిచే గుర్తింపు బడిన సెక్షన్ కలదు
* మంచి హాస్టలు వసతి కలదు
* ప్రాస్పెక్టస్ ఉచితం. వివరములకు

యలమంచిలి చంద్రశేఖర్,

M A, B Ed, L S G D

ప్రిన్సిపాల్

ప్రగతి పబ్లిక్ ఇంగ్లీషు స్కూలు

4వ నెంబరు పోలీస్ స్టేషన్‌వద్ద

సూర్యారావుపేట విజయవాడ-2

ప్రారంభం 1970 జూన్ 15

* 1వ తరగతినుండి మెట్రిక్ వరకు తరగతి వారీగా ఇంగ్లీషు మీడియంలో శిక్షణ ఇవ్వబడును
* ప్రతి తరగతిలోనికి పరిమిత సంఖ్యలో మాత్రమే విద్యార్థులుచేర్చుకొనబడును
* తక్కువ ఫీస్టులు వసతి కలదు.
* సీట్లు వలయువారు ముందుగా రిజర్వు చేసుకొనవలయును.
* ప్రాస్పెక్టస్ ఉచితం

బి రాజేంద్రన్,

కరస్పాండెంటు ఫోన్ 7971

టెండరు నోటీసు

Roc No 83/70 Dt 9-5-70

కృష్ణా జిల్లా, గన్నవరం తాలూకా, బుద్ధవరం గ్రామపంచాయతీకి పోలీసు పెల్లుకు 75 ఎలక్ట్రికల్ మోటారు దాని పార్టులు సప్లయిచేసి, బిగించి వర్కింగు కండిషన్‌లో పెట్టుటకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 21-5-70 సాయంత్రము గం. 4.00 లకు తీసికోబడి, గం. 4 30 కి టెండరుదార్ల సమక్షమున తెరువబడును డిపాజిట్టు రు. 100/ చెల్లించవలెను.

పి ఎల్ కాంతారావు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

బుద్ధవరం గ్రామ పంచాయతీ

11-5-70.

ANDHRA UNIVERSITY

NOTIFICATION

It is hereby notified that the S S C Text in Urdu prescribed for 1970 Examinations will continue for 1971 Examinations also The Books will be ready for sale from 1st June, 1970 Intending purchasers may apply to the Director Andhra University Press & Publications, Waltair, for particulars and order Forms with a stamped envelope

Waltair, J S SASTRY,

Dt 5th May 1970 Assisstant Controller of Finance

V. I. LENIN

COLLECTED WORKS

(IN FORTYFIVE VOLUMES)

Five new volumes have been planned additionally containing work of Lenin hitherto unpublished in English

On the occasion of the centenary of V I Lenin's birth Progress Publishers, Moscow, offers COLLECTED WORKS OF V I LENIN IN FORTYFIVE VOLUMES in English which include most of the writings of the great leader of the international working class movement

Each volume contains app 650 pages — Price Rs 1-70 (Per volum)

★

Centenary year is the appropriate occasion to possess all the volumes of LENIN COLLECTED WORKS

Postage Extra — Order with

★

VISALAANDHRA PUBLISHING HOUSE

Eluru Road Centre, VIJAYAWADA-2

VISALAANDHRA BOOK HOUSE,

Sultan Bazar, HYDERABAD

'ఎ' క్లాసు బ్యాంకు ఉద్యోగుల వేతనాల హెచ్చింపు

బొంబాయి, మే 12

ఏ క్లాసు బ్యాంకులలో పని చేస్తున్న లక్షా 25 వేల మంది వుద్యోగులకు 1970 జనవరి 1నుండి వేతనాలు పెరుగుతాయి. క్లార్కులకు రు 50 నుండి రు 100 వరకు, సబ్ స్టాఫ్‌కు రు. 25 నుండి రు 50 వరకు వేతనాలు పెరుగుతాయి

ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకులకు, విదేశ బ్యాంకులకు, పాతికిద్యంచహస్తున్న భారతీయ బ్యాంకుల అసోసియేషన్‌కు అఖిల భారత బ్యాంకు వుద్యోగుల అసోసియేషన్‌కు మధ్య పై మేరకు నేడు ఒప్పందం కుదిరింది

అఖిల భారత బ్యాంకు వుద్యోగుల అసోసియేషన్ ఈ విషయాన్ని నేడు పత్రికలకు విడుదల చేసింది

ఈ ఒప్పందం ప్రకారం ఎ క్లాసు బ్యాంకుల వేతన వ్యవస్థాన్ని క్రమబద్ధం చేయడం, ప్రాంతాల వారీగా తరగతుల సంఖ్యను రద్దుచేయడం జరుగుతుంది కడుపు భత్యాన్ని మూలవేతనంలో కలపడం జరుగుతుంది కడుపుభత్యాన్ని అంతవా వేసేందుకు 1960 క్రమికవర్గ జీవన సూచికను ప్రాతిపదికగా తీసుకుంటారు

ఈ ఒప్పందం ప్రకారం క్లార్కులకు 170 నుండి రు 500 ల వరకు, సబ్‌స్టాఫ్‌కు రు 116నుండి రు 200ల వరకు వర్తిస్తుందంటారు. దేశమంతటికీ ఇదే స్కేళ్ళు వర్తిస్తాయి

పెద్ద పెద్ద నగరాలలో పనిచేసే ఉద్యోగులకు 10 శాతం ప్రకారం సిటీ కాంపెన్సేటరీ అలవెన్సును యిస్తారు ఈ అలవెన్సు క్లార్కులకు 80 లకు తక్కువ కాకుండా రు 80 లకు మించకుండా యివ్వటం జరుగుతుంది సబ్‌స్టాఫ్‌కు 12½ శాతం ప్రకారం రు 10లకు తక్కువకాకుండా రు. 20లకు మించకుండా యిస్తారు ఈ రెండు కేటగిరీలకు యిచ్చే ప్రత్యేక అలవెన్సులు కూడా పెరుగుతాయి

ఇంటఅద్దె, ఇతర అలవెన్సులు క్రితంలో మాదిరిగానే వుంటాయి

ని మరియు ని బ్యాంకు వుద్యోగుల వేతనాలను పెంచే విషయంపై వెంటనే చర్చలు జరపటం జరుగుతుంది

పార్టీ విరాయింపుల అదుపుపై చట్టం

శ్రీ చావన్ వివరణ

న్యూఢిల్లీ మే 12

పార్టీ విరాయింపులను అరికట్టడానికి సంబంధించి అందరి అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం చట్టం తీసుకవస్తుందని నేడు హోంశాఖ పార్లమెంటరీ పంచదినపుల కమిటీ సమావేశంలో కేంద్ర హోంమంత్రి శ్రీ వై బి చావన్ తెలియజేశారు

ప్రస్తుత సమావేశంలో వ్యవధిలేనందువలన వచ్చే సమావేశంలో విరాయింపులపై వచ్చిన నివేదికపై చర్చ జరుగుతుందని ఆయన అన్నారు

మధ్యంతర ఎన్నికల సమస్య లేదు'

శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ మే 12

పశ్చిమ బెంగాల్లో మామూలు పరిస్థితి నెలకొనవంతవరకు మధ్యంతర ఎన్నికలసమస్య లేనప్పుడు హోంమంత్రి శ్రీ వై బి చావన్ నేడు పార్లమెంటరీ సంప్రతింపుల సమావేశంలో ఒక సభ్యుని సూచనకు సమాధానంగా తెలిపారు

రాష్ట్రపతి పాలనను సమర్థించు చేయడం మాత్రమే జరిగిందికాని, రద్దు చేయలేదని ఆయన పేర్కొన్నారు

రాష్ట్రంలో మామూలు పరిస్థితి నెలకొనకుండా మధ్యంతర ఎన్నికలు సాధ్యంకావని ఆయన చెప్పారు

నక్సలైట్ల సమస్య పరిశీలన

నక్సలైట్ల కార్యకలాపాలవలన యేర్పడిన సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలియజేశారు

ఈ సమస్య విషయంలో తీసుకోవలిగిన చర్యలపై యితరపార్టీలతోచర్చించాలని ప్రభుత్వం వాంఛిస్తున్నదని అన్నారు

ఎత్తిన బెంగాల్ ప్రభుత్వం తయారు చేసిన ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం సుమారుగా ఎరిశిలించడానికి త్వరలోనే సంప్రదింపుల సమావేశం జరుగుతుందని, నక్సలైట్ల కార్యకలాపాలను అదుపులో పెట్టడానికి అవసరమైన చర్యలపై వివిధ రాష్ట్రాల ప్రతినిధుల దృక్పథాలను తెలుసుకొనడానికి హోం మంత్రిత్వశాఖకు ఈ సమావేశం అవకాశం కల్పిస్తున్నదని శ్రీ చావన్ తెలిపారు

నక్సలైట్లపై నిషేధం విధించాలని సర్వసామాన్యమైన అభిప్రాయం వున్నదని, నక్సలైట్లను నిషేధించడానికి ప్రభుత్వం ముందుకువస్తే, పార్లమెంటు సభ్యులు తోడ్పాటు అభిస్తుందని కమిటీ సభ్యులు ఒకరు అన్నారు

ఈ విషయంపై హోంమంత్రి నిర్దిష్టమైన సమాధానమేమీ యివ్వలేదు

భారతీయకరణ నినాదంపై ఖండన

భారతీయకరణ నినాదాన్ని శ్రీ చావన్ ఖండిస్తూ ఒక మతాన్ని జాతీయ వ్యతిరేకమైనదని నిందించడంద్వారా రాజకీయ ప్రయోజనంకొరకు, కొన్ని పార్టీలు ప్రయత్నించడం అసమంజసమని అన్నారు

దేశంలోని మతకల్లోలాల పరిస్థితిని ప్రత్యేకించి విశాఖపట్నం చైదాలలోని పరిస్థితి గురించి సంప్రతింపుల కమిటీ సమీక్షించింది

మతకల్లోలాలు జరిగిన సందర్భంలో జిల్లా అధికారులు బాధ్యతవహించాలని జాతీయ సమైక్యతా మండలి చేసిన విజ్ఞప్తులు యేమయ్యాయని ఒక సభ్యుడు ప్రశ్నించారు

అత్యధిక రాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయాలను అంగీకరించాయని అధికారులకు వాటిని పంపించారని హోం మంత్రి శ్రీ చావన్ తెలిపారు

విమాన ప్రమాదంపై తాజా విచారణకు మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 12

గత జనవరిలో ఒక విమానాన్ని పరిశీలించేందుకు నడుపుతున్నపుడు ఆ విమానం పేలిపోయి దాన్ని పరిశీలిస్తున్న బాంబుస్క్వాడ్ ఏరోనాటిక్స్ సంస్థ చీఫ్‌టెస్ట్ పైలట్ కెప్టెన్ దాస్ మరణించిన ఘటనపై తాజా దర్యాప్తు జరిపించాల్సిందిగా పండితేశ్ సభ్యులు గావించిన డిమాండ్‌ను రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో తిరస్కరించారు. పండితేశ్ సభ్యులు శ్రీమతి కారదా ముఖర్జీ తదితర సభ్యులు పైడిమాండ్ చేశారు

పై ప్రమాదం అనంతరం ప్రభుత్వం నియమించిన విచారణసంఘానికి నిష్పక్షపాతంగా లేదనే అనుమానాలు వున్నాయని ఆ అనుమానానికి కారణాలు వున్నాయని వారు అన్నారు

ఆ విమానంలోనే లోపంవుందని అయితే విమానం ఉత్పత్తిదారులను రక్షించేందుకుగాను ఎచారణ సంఘం ఆ ప్రమాదానికి కారణాన్ని కెప్టెన్ పైలట్ శ్రీ దాస్‌పైనే నెట్టడం జరిగిందని పండితేశ్ సభ్యులు ఆరోపించారు

సుప్రీంకోర్టులేదా హైకోర్టు న్యాయమూర్తి నాయకత్వాన సాంకేతిక నిపుణులు, పార్లమెంటు సభ్యుల సలహా సంఘాన్ని ఏర్పరచి తాజా విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు

రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ పై డిమాండ్‌ను తిరస్కరించారు ఆయన పై ఘటనపై విచారణ జరిపిన బోర్డునివేదికను సభకు తదిని వివరించారు

బోర్డు నివేదికను నిపుణులు పరిశీలించి జరుగుతున్నదని, ఆ నిపుణులు ఏ అంశంపైనయినా ఇంకా ఎచారణ జరిపించాలని ఎరిశిలనలో అభిప్రాయపడినట్లయితే ఆ విధంగా తప్పక జరిపించగలమని శ్రీ స్వరణ్‌సింగ్ హామీ యిచ్చారు

ఈ తాజా తిరిగి విచారణ జరిపించటానికి మాత్రం వీలులేదని ఆయనతిరస్కరించారు

క్విలన్ ఆస్పత్రిలో మందులగల్లంతు

9 మంది ఉద్యోగుల తొలగింపు

తిరువనంతపురం మే 12

క్విలన్ జిల్లా ఆస్పత్రిలో పనిచేసే 9 మంది ఉద్యోగులు ఇళ్ళ నుండి కొన్ని మందుల పాకెట్లు 2 వేల రూపాయల విలువైన మందులను స్వాధీనపరుచుకుని వారిని ఉద్యోగాలనుండి సస్పెండ్ చేశారు

ఈ విషయాన్ని కేరళ ఆరోగ్యమంత్రి శ్రీ జార్జి తెలియపరిచారు ప్రభుత్వ ఆస్పత్రులలో ఇట్టి అవినీతి పద్ధతులను నిర్మూలించేందుకు అవసరమైనట్టయితే శోధనకుపంపి ఆయన చెప్పారు

రాష్ట్ర ఆరోగ్యశాఖ నిబంధనావళిని రూపొందించేందుకు వైద్యాధికారులలో కూడిన నిపుణులసంఘం ఏర్పరచబడుతుందని మంత్రి చెప్పారు

ఈ కమిటీ ఉద్యోగుల అధికారాలు విధులను గూర్చి మాత్రమే గాక ప్రభుత్వ అధికారంలో వున్న మందులను సక్రమంగా వినియోగించే విషయంలో డాక్టరు తదితరుల బాధ్యతలనుకూడా స్పష్టపరుస్తుందని శ్రీ జార్జి తెలిపారు

క్విలన్ జిల్లా ఆస్పత్రిలో మందుల లంచానికు సంబంధించి రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టరు డాక్టర్ జోసెఫ్ ఎత్తుక ఎరిశిలన జరుపుతారని మంత్రి చెప్పారు

పోలీసు సూపరింటెండెంటు దర్యాప్తుపై 9 మంది ఉద్యోగులను సస్పెండు చేయడం జరిందని మంత్రి చెప్పారు

ఆస్పత్రి మందులు, ఏ మందులు షాపుల నుండి పోలీసులచే స్వాధీనంచేసుకోబడ్డాయో ఆ షాపుల యజమానులపై కూడా దర్యాప్తు తీసుకోబడుతుందని మంత్రి చెప్పారు

ఆస్పత్రులకు అవసరమైన మందులకొనుగోలుకు ఇప్పటికి 3 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని మంత్రి చెప్పారు

ఇవి వైద్య శాఖకు కేటాయింపబడిన మొత్తం ఖర్చులో అయిదవ వంతని మంత్రి చెప్పారు

భారత ప్రభుత్వ నిర్ణయం మూలంగా మందుల ధరలు తగ్గటంవల్ల అన్నత్రులకు ఇచ్చే మందుల పరిమాణం పెరుగుతుందని మంత్రి చెప్పారు.

8 కమ్యూనిస్టు దేశాల ప్రధానుల సమావేశం

వార్సా, మే 12

సోవియట్ యూనియన్ ప్రధాని అలెక్సీ కాసిగిన్‌తో సహా 8 కమ్యూనిస్టు దేశాల ప్రధాన మంత్రులు నేడిక్కడ అర్ధశిఖరాగ్ర సమావేశం ప్రారంభించారు.

సోవియట్ యూనియన్ పోలెండ్ జెకోస్లావేకియా హంగరీ, రుమేనియా తూర్పు జర్మనీ బల్గేరియా మంగోలియా దేశాల ప్రధాన మంత్రులు ఈ శిఖరాగ్ర సభలో పాల్గొంటున్నారు కాస్కాన్ (పరస్పర ఆర్థిక సహాయ సమితి)లో సభ్యత్వం లేని యుగోస్లావియా ఈ సమావేశానికి పరిశీలకుడుగా ఒక ప్రతినిధివర్గాన్ని పంపింది

నేడు ప్రారంభమైన శ్రీ కాస్కాన్ శిఖరాగ్రసభ ఇది 24 వ సమావేశం కాస్కాన్‌లోని దేశాల ఆర్థికసమైక్యత (ఈ దేశాలన్నిటిలోను చెల్లుబడి అయ్యే విధంగా కరెన్సీ ఎక్స్చేంజు మొదలగు ఏకీకరణను గూర్చి ఈ శిఖరాగ్ర సభలో చర్చిస్తారు.

సిహనౌక్ ప్రభుత్వానికి సోవియట్ తోడ్పాటు

మాస్కో మే 12

నరోడమ్ సిహనౌక్ ప్రధాన ప్రభుత్వానికి సోవియట్ సానుభూతి తోడ్పాటునుపొందుతుందని ప్రకటిస్తూ సోవియట్ ప్రధాని కొసిగిన్ సిహనౌక్‌కు సందేశం పంపించారు.

కాంబోడియాలో అమెరికా జోక్యానికి రచయితల నిరసన

న్యూఢిల్లీ మే 12

కాంబోడియాపై అమెరికా సైన్యాలను పంపిన నిక్సన్ చర్యలకు నిరసన తెలుపుతూ 80 మంది ప్రముఖ రచయితలు కళాకారులు న్యూఢిల్లీలోని అమెరికా సమాచార కేంద్రం వద్ద నేడు ప్రదర్శన జరిపారు

నిక్సన్ చర్యలను నిరసిస్తూ వారు పెద్ద పట్టున నినాదాలిచ్చారు

అమెరికా జోక్యాన్ని నిరసిస్తూ, కాంబోడియా ప్రజలకు తమ సానుభూతి తెలుపుతూ రచయితలు కళాకారులు అంతకు ముందు ఒక తీర్మానాన్ని చేశారు

అమెరికా సమాచారశాఖ కేంద్ర అధికారి ఒకరు గేటువద్ద ప్రదర్శనలను కలుసుకుని వారి తీర్మానాన్ని తీసుకున్నారు.

మూడవ ప్రపంచ దేశాలకు అమెరికా చర్యలను నిరసిస్తూ గుర్తుతెలియని కొందరయువకులు సమాచారశాఖ కేంద్ర అధికారికి ఒక తీర్మానం ప్రతిని అందజేసినట్లు తెలుస్తున్నది.

కలకత్తాలో నక్సలైట్ల బీభత్సం

యూనివర్శిటీ పరీక్షలకు ఆటంకం

కలకత్తా మే 12

కలకత్తా నగరంలో నేడు నక్సలైట్లు చాలా బీభత్సం చేశారు నేడు విద్యా సంస్థలపై దాడులు జరిపారు విశ్వ విద్యాలయ పరీక్షలకు ఆటంకం కలిగించారు

రాష్ట్ర భద్రతాశాఖకు చెందిన రవాణా బస్సును తగులబెట్టిన ఒక గుంపుపై పోలీసులు నాలుగురౌండ్లు కాల్పులు జరిపారు ఈ గుంపులోని వ్యక్తులు నక్సలైట్లని భావించ బడుతూవుంది ఈగుంపు పోలీసులపైనాటు బాంబులతో దాడి జరిపారు ఈ ఘటన ఉత్తర కలకత్తాలో భూపేన్‌లోపే ఎవెన్యూ వద్ద జరిగింది

ఈ ఘర్షణలో ఒక పోలీసు గాయపడ్డాడు అతన్ని ఆస్పత్రిలో చేర్చారు ఆ బస్సు ప్రయాణీకులు ఎవరూ లేరు. బస్సుపూర్తిగా దగ్ధం అయింది. పోలీసులు బాష్పవాయువు ప్రయోగం చేసినా పరిణామం లేక కాల్పులు జరిపారు

కారెస్ ఇన్‌స్టిట్యూట్ అనే వాయ్యూర్ సెకండరీ వారగారం భవనంపై నక్సలైట్లు దాడిచేసి లేబరేటరీ లైబ్రరీ నాశనం చేశారు ఈ వారగారం మధ్య కలకత్తాలో తెలివిసాటి, ధనంతో పేరొందిన ప్రాంతం అదికాదు ఉత్తరంప్రదేశం నక్సలైట్లకు చెందిన ఒక గుంపు పారగారం భవనం 3 వ అంతస్తులోవున్న లేబరేటరీ లైబ్రరీలోకి ప్రవేశించి వారి చేతికి దొరికినవన్నీ నాశనంచేశారు

వారు నెహరూ సుభాస్‌చంద్రబోసుల చిత్రపటాలను లాగిపారేసి ఆ తరువాత నాశనం చేశారు పుస్తకాలు పత్రికలు ఒక బోటు కుప్పగాపోసి తగులబెట్టారు

ఫార్వర్డ్‌బ్లాక్ కార్యకర్తలపై మార్క్సిస్టుల దాడి

సలుగురి అరెస్టు

తూర్పు కలకత్తాలోని ఎయిగాగన్ బస్తీలో మార్క్సిస్టు కార్యకర్తలు ఫార్వర్డ్ బ్లాక్ కార్యకర్తలపై బాంబులు రాళ్ళు ఇతర ఆయుధాలతో ఘర్షణకు దిగిన సందర్భంగా పోలీసులు 11 రౌండ్ల బాష్పవాయువును ప్రయోగించారు ఇద్దరు పోలీసులతో సహా అయిదుగురు వ్యక్తులు గాయపడ్డారు వారిలో ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చారు ఈ సందర్భంగా నలుగురిని అరెస్టు చేశారు

11 కేంద్రాలలో పరీక్షలకు అంతరాయం

నక్సలైట్ విద్యార్థులు నేడు పట్టణంలో 11 కేంద్రాలలో బి ఎస్ సి పార్టు (1) పరీక్షలు జరగకుండా అంతరాయం కల్గించారు

పోలీసులు అరెస్టు చేసిన నక్సలైట్ విద్యార్థులపై పోలీసుల దమనకాండను నిరసనగా వీరు ఈ దుర్య చేట్టారు

ఎట్టణంలోని అన్ని కేంద్రాలలోను పరీక్షలను నక్సలైట్లు అంతరాయం కల్గించినట్లుగా తమకేమీ సమాచారం అందలేదని పోలీసు కమిషనర్ తెలిపారు

ఇప్పటికే నక్సలైట్లు నాలుగు కళాశాలల్లో దాడులు జరిపి మహారాజాశ్రీచంద్ర కళాశాల మౌలానా ఆజాద్ కళాశాల వంగవాసి కళాశాల ఆర్ జి కర్ మెడికల్ కళాశాల కారిస్ ఇన్‌స్టిట్యూట్‌లపై యింతవరకు నక్సలైట్లు దాడి జరిపారు

బి ఎస్ సి మొదటి పార్టు పరీక్షలు జరుగుతుండగా ఎటు కేంద్రాలలో నక్సలైట్లు బాంబులతో దాడి జరిపారు కొన్నిచోట్ల మెకానికల్ విద్యార్థులు పరీక్షలను నిలిపి రావటానికి తిరస్కరించారు ఆ విధంగా కేంద్రాలలో మాత్రం మామూలుగానే పరీక్షలు జరిగాయి

అయితే నక్సలైట్లకు బలమైన కేంద్రాలని చెప్పబడుతున్న ప్రెసిడెన్సీ కళాశాల మౌలానా ఆజాద్ కళాశాల ఎం ఎస్ జానీకి ఇన్‌స్టిట్యూట్‌లలో నక్సలైట్లు బలవంతాన భయపెట్టి విద్యార్థులను బయటకు రప్పించారు

రేపుకూడా పరీక్షలను జరిపినట్లయితే యిదే విధంగా చేస్తామని ప్రతి కేంద్రంలోను నక్సలైట్లుబెదిరించారు

ఖడ్గపూర్ జిల్లానుండి వచ్చిన ఒక సమాచారంప్రకారం కాంటాయేలో నక్సలైట్లు 50 బాంబులవరకు వేసి అక్కడి కేంద్రంలో పరీక్షలకు అంతరాయం కల్గించినట్లు తెలియవచ్చింది

నేడు నక్సలైట్ల దాడుల దృష్ట్యా అన్ని పరీక్ష కేంద్రాలకు రేపటి నుండి పోలీసు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ పబ్లిక్ తెలిపారు కలకత్తా విశ్వవిద్యాలయపై ప్రిచ్యాన్సలర్ శ్రీసేన్‌ను కొందరు నక్సలైట్లు కలుసుకుని అరెస్టు చేసిన నక్సలైట్ విద్యార్థులను విడుదల చేయాల్సిందిగా పోలీసులపై వత్తిడి చేయవలసిందిగా అయిరను కోరారు

కాని విద్యార్థుల ఎజెండాని పోలీసులకు వేశారు.

కాంబోడియానుండి కొన్ని సేనల ఉపసంహరణ

సైగాన్, మే 7

కాంబోడియానుండి అమెరికా దళాలలో కొన్ని ఉపసంహరింపబడినట్లు అమెరికా సైనికులు తెలిపింది

పాలట్స్‌బిక్ ప్రాంతంలో మే 7 న దాడి ప్రారంభించిన అమెరికా సేనలు తమ పనిని పూర్తి చేసుకొని దక్షిణ వియత్నాంలోకి వచ్చాయని సైనిక ప్రతినిధి చెప్పారు

పాలట్స్‌బిక్ ప్రాంతం నుండి ఎన్ని సేనలు ఉపసంహరింపబడ్డాయో ప్రతినిధి వెల్లడించలేదు

కాంబోడియా నుండి కొన్నివేల అమెరికన్ సేనలు ఉపసంహరింపబడ్డాయని, కమ్యూనిస్టు స్థావరాలపై దాడులు జూన్ 15 నాటికి పూర్తి అవుతాయని అమెరికా రక్షణ మంత్రి మెల్విన్‌లియార్డ్ నేడు వాషింగ్టన్‌లో చెప్పారు

నిక్సన్ ప్రకటన

కాంబోడియాలో తమ సైనిక విజయాలు అంతకాలము మించాయని కాబట్టి గతంలో ప్రకటించిన ప్రకారం వియత్నాంనుండి 1 50 000 సైనికుల ఉపసంహరణ పద్నాలుగవ కాలం నాటికి పూర్తి అవుతుందని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చెప్పారు

దక్షిణ వియత్నాం నౌకాదళ విమానాలు నేడు కాంబోడియాలోని కంపాంగ్‌చాయ్ నగరం చేరాయి

10 గస్తీనౌకలు ఈ పట్టణం చేరాయని దక్షిణ వియత్నాం సైనిక వర్గాలు చెప్పాయి.

లెబనాన్ భూ భాగంపై ఇజ్రాయిల్ ఆకస్మిక దాడి

ఐక్యరాజ్యసమితి మే 12

లెబనాన్ భూభాగంపైన ఇజ్రాయిల్ విమానాలు, టాంకులు భారీ ఎత్తున నేడు దాడి జరిపాయి

లెబనాన్ నుండి తక్షణం ఇజ్రాయిల్ సైన్యాల్ని ఉపసంహరించాల్సిందని నేడిక్కడ జరిగిన ఐ రా స భద్రతా సంఘ అత్యవసర సమావేశం డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

లెబనాన్‌పై నేటి ఉదయం పెద్దఎత్తున ఇజ్రాయిల్ దాడి సందర్భంగా లెబనాన్ భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసింది

లెబనాన్‌కు సహాయంగా ఇరాక్, సిరియాలు యుద్ధరంగంలో దుమికాయి

ఇజ్రాయిల్ - లెబనాన్ సరిహద్దులలో నేటి ఉదయం 8 గంటలకు ఇజ్రాయిల్ పెద్ద ఎత్తున విమానాలు టాంకులతో దుర్రాక్రమణ ప్రారంభించింది

లెబనాన్‌కు సహాయంగా సిరియా ఇరాక్‌లు యుద్ధంలోకి ప్రవేశించాయి

సిరియా టాంకులు, విమానాలు లెబనాన్ దళాలకు సహాయంగా ప్రవేశించాయి దక్షిణ లెబనాన్‌లో ప్రస్తుతం యుద్ధం జరుగుతున్నది

లెబనాన్ పట్టణం రదయాలో ఇజ్రాయిల్‌కు చెందిన పాంటమ్ జెట్ విమానం కూల్చివేయబడిందని ప్రభుత్వాధికారులు ఇక్కడ ప్రకటించారు

పరిహద్దుకు ఆవల కిలోమీటర్ల దూరంలో కైరా అనే గ్రామంవద్ద ఇజ్రాయిల్ టాంకులను లెబనాన్ టాంకులు ఎదుర్కొని హోరాహోరీ పోరాడుతున్నాయి ఇజ్రాయిల్ టాంకులను సైన్యాన్ని ముందుకు నాకకు దా లెబనాన్ ఫైటర్లు అడ్డగించారని 7 టాంకులను, 7 ఆర్మర్డ్‌లను ధ్వంసం చేశారని సైనిక ప్రకటన ఒకటి తెలియచేసింది

లెబనాన్ పరిహద్దులపై నేడు జరిగిన యుద్ధంలో సిరియాకు చెందిన మూడు మిగ్ విమానాలు కూల్చివేసినట్లు టెల్‌అవీవ్‌నుండి ఇజ్రాయిల్ సైనిక వర్గాలు తెలియచేశాయి

అరబ్ గడ్డ ఎరిశిశకై ఇజ్రాయిల్ స్థావరాలపై ఇరాక్ సైన్యాలు యుద్ధాలకి దిగాయని బాగ్దాద్ రేడియో ప్రకటించింది

1967 లో 6 రోజులపాటు జరిగిన పశ్చిమాసియా యుద్ధం సందర్భంగా కోల్పోయిన ఇరాక్ సైన్యాలు సిరియా ఎంపబడ్డాయి

1948 లో ఇజ్రాయిల్ ఎర్పడినప్పటి నుండి లెబనాన్ పై ఎప్పుడూ జరపబడిన పెద్ద ఎత్తున టాంకులతో దాడిజరుపుతున్నట్లు ఇజ్రాయిల్ అధికారి ఒకరు చెప్పారు అయితే ఇజ్రాయిల్ సైన్యం వివరాలుఆయన తెలుపలేదు, గత వారంలో ఇజ్రాయిల్ ఎట్టాంపై లెబనాన్‌లోని గెరిల్లాలు రాకెట్ దాడి జరిపినట్లు ఆ అధికారి ఆరోపించారు. దానికి ప్రతిగానే ఇప్పుడు ఈ దాడిని జరుపించినట్లు ఆ అధికారి చెప్పారు.

లెబనాన్‌లోని గెరిల్లాల టాంకుల స్థావరాలపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు కొనసాగుచున్నవని ఒక సైనికప్రతినిధి చెప్పారు

అమెరికా తయారు చేసిన ఫాంటం విమానాన్ని లెబనాన్ సైనికులు కూల్చివేశారన్న సమాచారాన్ని ఆ సైనిక ప్రతినిధి తిరస్కరించారు

సూయజ్ కాల్వపై అరబ్ ఇజ్రాయిల్ల యుద్ధం

కైరో, మే 12

సూయజ్ కాల్వపై దక్షిణ భాగంలో అరబ్ సైన్యాలు ఇజ్రాయిల్‌కు చెందిన రెండు హెలికాప్టర్లను ఒక టాంక్‌ను నాశనంచేశామని అరబ్ సైనిక కమాండ్ ప్రకటించింది

ఈ విషయాన్ని కైరో రేడియో ప్రకటించింది

తూర్పుభాగంలో పటాణంలో ఇజ్రాయిల్ విమానాలు యుద్ధరంగంలో ప్రవేశించాయని రేడియో తెలిపింది

వెంటనే అరబ్‌విమాన విధ్వంసక శతఘ్నులు వాటిని నిరోధించాయని తెలిపింది

పూయజ్ దక్షిణభాగాన యుద్ధంలో అరబ్‌లదెబ్బ ఇప్పుడు మరణించారని ఇజ్రాయిల్‌కు పెద్దమొత్తం ప్రాణనష్టం, అయినాలనష్టం జరిగిందని అరబ్ సైన్యాలు ఘనంగా తమ స్థావరాలను చేజిక్కుచ్చుకున్నాయని సైనికప్రతినిధి తెలిపారు ఈవిషయంలో ఇజ్రాయిల్‌కు చెందిన మూడు అప్ట్రాన్‌లు రెండు టాంకులను అరబ్ దళాలు నాశనం చేశాయి

అమ్మాన్ హెచ్చరిక

లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడి జరుగుతుందని నిన్న రాత్రి అమ్మాన్‌కు చెందిన పక్క రేడియో ముందుగానే హెచ్చరించింది

లెబనాన్‌పై నేడు పెద్దఎత్తున ఇజ్రాయిల్ దాడి జరిపిన దృష్ట్యా లెబనాన్, భద్రతా సంఘ అత్యవసర సమావేశం జరపాలిందిగా బ్రాన్సు విజ్ఞప్తి చేసింది

భద్రతా సంఘ సమావేశం భారత కాలమానం ప్రకారం నేటి రాత్రి 8 30 కు ప్రారంభమైంది

భద్రతా సంఘ అత్యవసర సమావేశాన్ని ఇజ్రాయిల్ కూడా విజ్ఞప్తి చేసి ట్లు యిక్కడ ప్రకటించబడింది

లెబనాన్ మంత్రివర్గ అత్యవసర సమావేశం

ఇజ్రాయిల్ పెద్ద ఎత్తున దాడి జరిపిన వార్త రాగానే వెంటనే లెబనాన్ మంత్రివర్గ అత్యవసర సమావేశం ఏర్పాటుచేయబడింది మంత్రివర్గ సమావేశానికి సైనిక అధికారిని ఒకరిని కూడా పిలిచారు

లెబనాన్ అధ్యక్షుడు హెలూ ప్రధాని రషీద్‌కరామీ విదేశాంగమంత్రి నాసిఫ్‌మాక్ అలారీలు నాలుగు అగ్రశ్రేణి రాయబారులను పిలిపించి కలుసుకున్నారు

ఇజ్రాయిల్ దాడిపై వారు రాయబారులతో చర్చించారు అనంతరం బ్రాన్స భద్రతా సంఘానికి ఈ విషయమై ఫిర్యాదు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించినట్లు అధికార ప్రకటన మొనవడింది

మంత్రివర్గంలో కొద్దిసేపటి, లెబనాన్‌ను యుద్ధభూమిగా చేసుకునివిగెరిల్లాలు పోరాటం, సాగించేందుకు అనుమతించటం తెలివైన పనికాదని అన్నప్పటికీ మనమంతా ఐక్యంగా నిలబడి దుర్రాక్రమణను ఎదుర్కొంటాం అని ప్రసంగానికి వెల్లడిచేయాలని పార్లమెంట్ స్పీకర్ పేర్కొన్నట్లు పత్రికలవారికి తెలిపారు

లెబనాన్ ప్రభుత్వం బీరూట్‌లోని సోవియట్ అమెరికా, బ్రిటన్ ఫ్రాన్స్ దేశాల రాయబారులతో చర్చించి భద్రతాసంఘ అత్యవసర సమావేశం ఏర్పాటుకై విజ్ఞప్తి చేసింది

లెబనాన్ ప్రధాని రేడియో ప్రసంగం

లెబనాన్ దేశ ఐక్యతను నాశనంచేసి దేశంలో అరాజకం లేవగొట్టాలనే దురుద్దేశంతో ఇజ్రాయిల్ దాడి జరుపుతున్నదని లెబనాన్ ప్రధాని రషీద్‌కరామి దేశ ప్రజలకు విజ్ఞప్తి ప్రసంగంచేస్తూ తెలియచేశారు

1947 లో ఇజ్రాయిల్ దూరక మొదలు మూడుసార్లు లెబనాన్ - ఇజ్రాయిల్ సరిహద్దులో ఈ ఇబ్బందులు

మలబార్ జిల్లాలో 5 లక్షల పట్టాలు

కేరళ రెవిన్యూమంత్రి శ్రీ జాకబ్ వెల్లడి

తిరువనంతపురం, మే 13

మలబార్‌లోని కొండప్రాంతాల్లో సుమారు 5 లక్షల కౌల్దారులకు, పూరిగుడిసెల్లో నివసించే వారికి జూన్ 30 వ తేదీ నాటికి శాశ్వత పట్టాలు, క్రయ సర్టిఫికెట్లు యివ్వబడతాయని రెవిన్యూమంత్రి శ్రీ జాకబ్ నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

ప్రణాళికా సంఘ ఆదేశాల మేరకు కేరళలో భూసంస్కరణలు అమలు జరిపేందుకు కొనసాగిస్తున్న శీఘ్రమైన కృషిపట్ల కేంద్ర ప్రభుత్వం సంతోషం వ్యక్తంచేసిందనిజాకబ్ చెప్పారు.

భూ సంస్కరణల చట్టాన్ని అమలు పరచడంలో అవుతున్న వ్యయంలో కొంత భాగాన్ని భరించే విషయం పరిశీలిస్తానని కేంద్రం తెలియజేయడం, కేరళ భూ సంస్కరణలను అభినందించడమేనని అన్నారు.

భూ సంస్కరణలను అమలు జరిపే నిమిత్తం, భూములు సర్వే జరిపేందుకు, లాండు ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయడానికి వాటికి అవసరమైన సిబ్బందిని నియమించేందుకు, కౌల్దారులకు పునరావాసం కల్పించేందుకు సుమారు రు. 10 కోట్లు వ్యయం అవుతుందని జాకబ్ అన్నారు.

కౌల్దారుకు, పూరిగుడిసెలలో నివసించే వారికి, శాశ్వత హక్కు యిచ్చే కార్యక్రమంలో తొలిదశలో భాగంగా, పాల్‌ఘాట్ జిల్లాలోని అట్టపాడి లోయ ప్రాంతంలో లక్ష యకరాల ప్రాంతాలలో వుంటున్న 5 వేల గిరిజనులకు పట్టాలు, క్రయ సర్టిఫికెట్లుయివ్వబడతాయి.

తర్వాత దశ కార్యక్రమం క్రింద పూలపల్లి, ఒట్టియాన్, నీలాంబుర్ ప్రాంతాల్లో పట్టాలు యివ్వబడతాయి. భూ సంస్కరణల చట్టం అమలు 1971 నాటికి పూర్తి అయిపోతుందని చెప్పారు.

కేంద్ర ఆహారమంత్రితో, అదికారులతో చర్చలు సరిపే, జాకబ్ నిన్న యిక్కడికి వచ్చారు. ఆయన పత్రికల వారితో యీ క్రింది విధంగా ప్రకటించారు:

కేరళ భూసంస్కరణల చట్టాన్ని యీ సంవత్సరం జనవరి 1 వ తేదీనుండి అమలు జరపడం జరుగుతున్నదనీ, యీ నాలుగు నెలల్లోను యీ కార్యక్రమం క్రింద రాష్ట్రప్రభుత్వానికి ఒక కోటి రూపాయలు ఖర్చయాయనీ అన్నారు, భూసంస్కరణల పూర్తి అమలుకు రు. 10 కోట్లు వ్యయం అవుతుందనీ, యిందులో భూస్వాములకు యిచ్చే నష్టపరిహారం కూడా కలిసి వుందనీ అన్నారు.

రాష్ట్రపతికి అభ్యర్థన

తిరువనంతపురం, మే 13

గృహ నిర్మాణ బోర్డు ఏర్పాటుకు వీలుగా ఒక ఆర్డినెన్సును జారీ చేసేందుకు అనుమతించవలసిందిగా రాష్ట్రపతిని కోరాలని కేరళ మంత్రివర్గం నేడు నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ ఇక్కడ తెలియచేశారు.

రాష్ట్ర శాసనసభ నెలకొల్పు కమిటీ సూచనల ప్రకారం సవరణ రూపంలో ఆర్డినెన్సు ఉండగలదని అన్నారు. గృహ నిర్మాణబోర్డు ఏర్పాటుకు సంబంధించిన ఒక బిల్లు శాసన సభ ముందు వున్నదని అన్నారు.

రాష్ట్రపతి అనుమతించిన వెంటనే ఆర్డినెన్సును జారీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

శేషన్‌పై విచారణ

మాజీ ఆర్థికమంత్రి శ్రీ యన్. కె. శేషన్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలను పరిశీలించే నిమిత్తం న్యాయమూర్తి యం. వేలుపిళ్ళైతో ఏకసభ్య సంఘాన్ని నియమించటం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

హిమాచల్‌ప్రదేశ్ ఎన్.జి.ఓ.ల జీతాల పెంపు

న్యూఢిల్లీ, మే 13

హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వ నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 1968 ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి జీతాలివ్వబడతాయని రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు లభించే సౌకర్యాలన్నీ హిమాచల్ ప్రదేశ్ ఉద్యోగులకు లభిస్తాయి.

హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా యీ ప్రకటన చేశారు.

శ్రీమతి సత్యవతి డాంగ్ (కాం) అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయనీ ప్రకటన చేశారు.

ఎంజాబ్ ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా తమ ఉద్యోగులకు కూడా జీతాలు పెంచాలని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి కోరారని శ్రీ శుక్లా అన్నారు. కోర్కెను అంగీకరించడం జరుగుతున్నదని శ్రీ శుక్లా. హిమాచల్ ప్రదేశ్‌కు అంగీకరిస్తే కేంద్ర పాలిత ప్రాంతాలన్నింటికీ యీ సౌకర్యం అమలు చేయవలసివస్తుందన్నారు. కేంద్రం యీ ఆర్థిక బరువును భరించవలసివస్తుంది.

పిల్లలకు విషంపెట్టి తాను విషంతిన్న తల్లి

సేలం, మే 12

విడుపేద జీవితాన్ని అంతం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో విడదోగి యైన పాలెవాని భార్య తన యిద్దరు పిల్లలకు విషం పెట్టి తాను విషం తిన్నది ఈ సంఘటన గత రాత్రి జరిగిందని పోలీసులు తెలియజేశారు.

3, 5 సంవత్సరాల వయస్సుగల యిద్దరు పిల్లలు ఆస్పత్రిలో మరణించారు. ఆస్పత్రిలో కోలుకుంటున్న తల్లిని పోలీసులు అరెస్టు చేశారు.

బొంబాయి కౌన్సిలర్ల గౌరవ వేతనం పెంపు

బొంబాయి, మే 12

కౌన్సిలర్ల గౌరవ వేతనాలను రు. 200 నుండి రు. 400కు పెంచాలన్న శివసేన ప్రతిపాదనను బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ నేడు ఆమోదించింది.

సమావేశాలకు హాజరైనందున చెల్లించే అలవెన్సును రు. 10 నుండి రు. 20 లకు పెంచారు. ఇందువల్ల కార్పొరేషన్ సంవత్సరానికి రు. 4.2 లక్షలను అదనంగా భరించవలసి వస్తుంది.

శివసేన ప్రతిపాదనను కాంగ్రెస్, పి. యస్. పి. సభ్యులు బలపరిచారు. సంయుక్త కమిటీలో వాల్గొనలేదు.

బెంగాల్ పరిపాలనలో మార్పులు

కలకత్తా, మే 12

పశ్చిమ బెంగాల్ పరిపాలనా శాఖలో, పోలీసు శాఖలో పెద్ద ఎత్తున మార్పులు చేయాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్. యస్. ధావన్ నేడు నిర్ణయించారు.

హోంశాఖ కార్యదర్శి శ్రీ యస్. పి. రాయని ప్రస్తుత పదవి నుండి బదిలీచేయడం జరుగుతుందని. ఆయనకు ఆహార కమిషనర్ పదవిని యివ్వడం జరుగుతుందని గవర్నర్ చీఫ్ సెక్రటరీ శ్రీ యస్. మల్లిక్ తెలియచేశారు. ప్రస్తుతం ఆహార కమిషనర్‌గావున్న శ్రీ వి. ఆర్. గుప్తాను హోంశాఖ కార్యదర్శిగా నియమిస్తారు. హోంశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యస్ యం. ముస్తఫీ కేంద్రప్రభుత్వ సర్వీసులో చేరేందుకు ఢిల్లీ వెళతారు.

విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ అరుణ్‌సేన్‌ను హౌరా అభివృద్ధి ట్రస్టు చైర్మన్‌గా నియమించారు. ప్రస్తుత హౌరా అభివృద్ధి ట్రస్టు చైర్మన్ ఒక నెల సెలవుపై వెళ్ళారు.

ప్రెసిడెన్సీ డివిజన్ కమిషనర్ శ్రీ ఆర్. బెనర్జీ, అడిషనల్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యం. ఎ. హెచ్. మహర్, కలకత్తా పోలీసు కమిషనర్ శ్రీ పి. సేన్ ఖాదవి విరమణకు ముందుగా జూలై మొదటివారం నుండి నాలుగు నెలలు సెలవుపెట్టివెళతారు.

శ్రీ ఆర్. బెనర్జీని నిర్బంధంగా పదవీ విరమణ చేయిస్తున్నప్పటికీ ఆయనకు అన్ని పెన్షని సౌకర్యాలు యివ్వబడతాయి.

పోలీసు శాఖలో పెద్దఎత్తున మార్పులు చేయటం జరుగుతుందని శ్రీ మల్లిక్ తెలియజేశారు. జిల్లా స్థాయిలో కూడా సరిహద్దులనాన సంబంధమైనకొన్ని మార్పులు చేయటం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో పరిపాలనను మెరుగుపరచటానికి అన్నివిధాలా కృషిచేయటం జరుగుతుందన్నారు.

కేంద్ర రిజర్వు పోలీసులు

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే నిమిత్తం మరోమూడు కంపెనీల కేంద్ర రిజర్వు పోలీసులను పంపవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది.

బస్సు ప్రమాదం

మంగళగిరి, మే 13

విజయవాడ నుండి గుంటూరు వెళుతున్న ఆర్. టి. సి. బస్సు ఎ. పి. జడ్. 3694 కంతేరు అడ్డరోడ్డు దగ్గర గోతిలో పడిపోయింది.

ప్రయాణీకులలో పాలాయానికి గాయాలు తగిలాయి. వారిని ఆస్పత్రిలో చేర్చారు. (వి. వి.)

అగ్ని ప్రమాదం

మంగళగిరి, మే 13

నంబూరు రైలు స్టేషన్ ఎదురుగా గత రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి 2 ఇళ్ళు తగలబడిపోయాయి. మంగళగిరి కరీంనగర్ కాలనీలో వారిని గుంటూరు జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. (వి. వి.)

సిండికేట్ కార్యవర్గం

న్యూఢిల్లీ, మే 12

సిండికేట్ కార్యవర్గం ఈ నెల 22, 23 తేదీలలో ఢిల్లీలో సమావేశమై ఇటీవల ఉపఎన్నికలలో ప్రదానంగా మైసూరులో తమ పార్టీకి ఎదురైన అవజయాన్ని గూర్చి చర్చిస్తుంది.

ఈ సమావేశం అంతర్జాతీయ పరిస్థితిపై కూడా చర్చిస్తుందని ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. డి. మిశ్రా తెలిపు పరిచారు.

కాంబోడియా పరిస్థితి, ప్రభుత్వ విధానం, బారత్ విధానంపై పెరుగుతున్న సోవియట్ ప్రభావం మొదలగు విషయాలను చర్చ చర్చిస్తారు.

చైనా ఉపగ్రహాన్ని ప్రయోగించినప్పుడు భారత అణ్వస్త్రవిధానంపైగల విధానాన్ని గూర్చికూడా సమావేశం చర్చిస్తుంది. సిండికేటు పార్లమెంటరిపార్టీ, ఈ విషయాన్ని చర్చించిందిగాని అంతిమనిర్ణయాన్ని కార్యవర్గానికి విడిచిపుచ్చింది.

సిండికేట్ పార్లమెంటు సభ్యులలో దాదాపు బాలమంది అణుబాంబులనుతయారు చేయాలని వాదిస్తున్నారు.

అయితే ప్రస్తుత ప్రభుత్వ విధానం కాంగ్రెస్ కలిసి పున్నంతవరకు నిర్ణయించింది. కాబట్టి ఈ విషయాన్ని కార్యవర్గానికే విడిచి వెయ్యాలని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

బ్యాంకులకు రుణ సౌకర్యాల పెంపుచేసే బాధ్యత

హైదరాబాద్, మే 13

దేశంలోని 330 జిల్లాలో బ్యాంక్ ఋణ సౌకర్యాలను అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వ రంగంలోని 22 బ్యాంకులకు, మరో రెండు ఇతర బ్యాంకులకు అప్పగించడ ఇడింది.

ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధిలో ఎదురవుతున్న ఋణ సౌకర్య సమస్యలు పరిశీలించి బ్యాంకింగు విధానానికి అవసరమైన సర్దుబాటు మార్పు అందజేసే నిమిత్తం ఎర్పాటు కాబడింది.

ఈ పరిశీలక బృందం జాతీయఋణసమితి అధ్యక్షులు శ్రీ జి. ఆర్. గాడ్గిల్ సూచన మేరకు నియమించబడింది.

ఒక పరిమిత ప్రాంతాన్ని ఎన్నుకుని, ఆ ప్రాంతంలోని ఆర్థిక వనరులను సమీకించి ఒక సమగ్ర ఋణసౌకర్య పథకాన్ని రూపొందించవలసిందిగా ఆ పరిశీలక బృందం 1969 లో వాణిజ్య బ్యాంకులకు సూచన చిద్వింది.

ఈ సూచనను రిజర్వ్‌బ్యాంక్ సూత్రప్రాయంగా ఆమోదించింది.

రణదివే పంథాకు తమిళనాడు మార్క్సిస్టుపార్టీ వ్యతిరేకత

మద్రాసు, మే 13

1948 లో బి. టి. రణదివే రూపొందించిన విధానాన్ని మార్క్సిస్టుపార్టీ చేబట్టాలని, గణేష్‌ఘోష్ (ఎం. పి) చేసే వాదనను తమిళనాడులోని మార్క్సిస్టుపార్టీ సభ్యులు అత్యధిక సంఖ్యాకులు, సుమారు 13 వేల మంది బలవరచబోరని మార్క్సిస్టుపార్టీ తమిళనాడు ప్రతినిధి ఐ.పి.ఎ. కి తెలిపాడు.

సాయుధ పోరాటానికి దేశం పరిపక్వమైందని తెలుపుతూ శ్రీ గణేష్ ఘోష్ ప్రచారిన పత్రాన్ని పార్టీ సభ్యులకు యింకా సర్క్యులేట్ చేయలేదు. అయితే అందులోని అంశాలు కొంతకాలం క్రిందటే పార్టీ నాయకులకు తెలుసునని ఆ ప్రతినిధి తెలిపాడు.

పార్టీ అధికార పూర్వకంగా ఆదేశం యివ్వగానే, ఆ పత్రంపై పూర్తిపర్చ జరుగుతుందని తమిళనాడులోని అత్యధిక పరిణామాల పార్టీ సభ్యులు అధికారాన్ని స్వాయత్తంచేసుకోడానికి సంప్రదాయ స్థానంనుండి అన్ని రూపాలపార్లమెంటరీసంస్థలలోను, పాల్గొనడం ద్వారా, బహు సంఘటన ఎత్తుగడలను యింకా అనులుపరచాలని కోరుతున్నారు.

పశ్చిమబెంగాల్, కేరళలో బహు సంఘటనల ప్రయోగాలను అంతగా చేపట్టలేదు. బహు సంఘటన సూత్రాలను పూర్తిగా బలపరిచారనే అభిప్రాయంతో తమిళనాడు మార్క్సిస్టు కమిటీ లేదు అన్ని రాష్ట్రాలలోను, కేంద్రంలోను మరింత సాన్నిహిత్యం, సైద్ధాంతికంగా దాదాపూర్వక కల బహు సంఘటనలను నిర్మించడంలో మార్క్సిస్టు పార్టీ నాయకత్వం వహించవలసి కోరుతుంది. మితవాద శక్తులు కూడా యిదేరకమైన ఎత్తుగడలను సంబంధించిన విధానాలను చేబడుతున్న ప్రస్తుత భారత రాజకీయ పరిస్థితుల్లో, బహు సంఘటన అనుభవాన్ని త్రోసివుచ్చరాదనీ, అందుచేత బహు సంఘటనల నిర్మాణం అవసరమనీ అన్నారు.

మార్క్సిస్టుపార్టీ తిరిగి రణదివే విధానాన్ని చేబట్టిట్లయితే మితవాద నియంతృత్వ శక్తులు చేతుల్లోకి పోయినట్లు కాగలదని తెలిపాడు. అదే విధంగా, మావో నుండి ఉత్తేజం పొందామని చెప్పుకునే, వాస్తవానికి ట్రాట్స్కీవాదుల పై భరికీసమ్మిళితులైన అతివాద అవాదక వాదుల చేతుల్లోకి పోకుండాను చూసుకోవాలి.

"నక్సలైట్లు మార్క్సిస్టు పార్టీని నాశనం చేయడానికి ప్రత్యేక ప్రాధాన్యత యిస్తున్న దృష్ట్యా, గణేష్‌ఘోష్ లేఖను పార్టీ సభ్యులలో చర్చకు పెట్టి త్రోసి వేయాలని తమిళనాడు కోరుకుంటున్నదని అన్నారు. (ఐ. పి. ఏ.)

రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, మే 12

కేంద్రబడ్జెటులో పన్నుల పెంపు 1970-71 ఫైనాన్స్‌బిల్లుపై పూర్తి కావడంతో పార్లమెంటు ప్రతిపాదనలను అమలులో లభించింది. నేడు రాజ్యసభ పరిశీలన ఉభయసభల ఆమోదం

రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించే ముందు, మిరాయిలు, నిల్వచేయబడిన చెన్నా, తేయాకు, కాఫీ, గ్లూకోసరిపై వాణిజ్య సుంకాలను, ఆదాయపుపన్నును పరిమితిని రు.7 000 లకు పెంచడాన్ని ఉపసంహరించాలనిజనసంఘం, ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యులు చేసిన డిమాండ్‌ను సభ తిరస్కరించింది.

వాణిజ్య సుంకాల ఉపసంహరణకు తెచ్చిన సవరణపై ఓటింగుకు పట్టుబట్టగా 43 69 ఓట్లతో సవరణ వీగిపోయింది.

ప్రస్తుతం మంగుళూరులో పనికాం చేస్తున్న రాష్ట్రపతి ఆమోద ముద్రకు బిల్లు పెడుతుంది

బిల్లు ఆమోదానికి ఉద్దేశించిన రాజ్యాంగ సద్దరం 75 రోజుల గడువు గురువారంతో ముగియనున్న కారణంగా యీ బిల్లు సరిలేనను యీ రోజే పూర్తి చేయడానికి అవసరమైతే రాత్రి ప్రొద్దుపోయే వరకు కూర్చోవలసి సభకు విన్నవించింది.

ధరల పెరుగుదల, పన్నులభారం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, విద్యా సంస్థల నిర్లక్ష్యం జరుగుతున్నదనీ, నిరుద్యోగసమస్యా పరిష్కారానికి తగినంతగా దృష్టిని కేంద్రీకరించడంలేదని బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

సామాజిక న్యాయంతోపాటు, పంపకం పెరుగుదలతోపాటు పన్నుల ప్రాతిపదికను విస్తరించడం జరుగుతున్నదని. పెట్టుబడులను పెంచడం, జాతీయ పెరుగుదలను అరికట్టడం ద్వారా మాత్రమే నిరుద్యోగ సమస్యను పరిష్కరించగలమని బిల్లును ప్రతిపాదించిన ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి సేథీ తెలిపారు.

శాశ్వత ఆర్థిక కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను ఆయన తిరస్కరించారు.

పన్నుల ఎగవేతను అరికట్టడానికి పరిపాలనా, చట్టబద్ధమైన చర్యలను కఠినం చేయడం వలన సత్ఫలితాలు వచ్చాయని, గత యేడాది ఆదాయం పన్నుల వసూలు పెరిగిందని ఆయన చెప్పారు.

సవరణలపై ఓటింగ్ జరిగినప్పుడు కమ్యూనిస్టు, మార్క్సిస్టు, డి. యం. కె. పార్టీల సభ్యులు సభలో లేరు.

ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘం మధ్యన స్పష్టమైన అవగాహన వున్నట్లు అని శ్రీ నిరంజనవర్మ (జనసంఘం) అన్నారు.

యీ బిల్లుకు వచ్చిన సవరణలపై ఓటింగు జరిగిన సందర్భంగా ఓజోవైందని శ్రీ సేథీ బిల్లు తృతీయ పఠనంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ అన్నారు.

తేయాకు, కాఫీ మొదలైన వాటిపై వాణిజ్య సుంకాలకు సంబంధించినంత వరకు ధరల పరిస్థితిపై నిరంతర నిఘా వుంటుందని అవసరమైన పరిస్థితి నిర్వహణలో పాలకులకు జరుగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ లోగడనే తెలిపారని ఆయన చెప్పారు.

ప్రభుత్వ రాజీనామాకై రాజ్‌నారాయణ్ డిమాండ్

సమాజంలోని బలహీనవర్గాల పరిస్థితి మెరుగుపరచడంలో, పైపన్నం జెందిన ప్రభుత్వం రాజీనామా చేయాలని, సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ రాజ్‌నారాయణ్ బిల్లుపై చర్చ సందర్భంగా డిమాండ్ చేశారు.

కేంద్ర మంత్రుల మధ్య విభేదాలలో పైచేయివున్నదని, ప్రైవేటు రంగం లాభాలను తగ్గించాలని ఒక మంత్రి చెబుతుంటే మరొక మంత్రి దృక్పథం అందుకుభిన్నంగా వున్నదని ఆయన అన్నారు.

అంతర్జాతీయంగా తన్నుకు విధానాలను అవలంబిస్తూండడంవలన భారతదేశం స్వేచ్ఛతులను కోల్పోతున్నదని ఆయన చెప్పారు.

ఆర్థికస్థోమతను పెంచడానికి వచ్చిన అవకాశాన్ని ప్రభుత్వం జారవిడుచుకున్నదని శ్రీ యం. మహతా (స్వతంత్ర) అన్నారు.

పేదవారిపై పన్నుభారాన్ని పెంచిన ఈ బడ్జెటును బోషలిస్టు బడ్జెటూ అనీ అనరాజీపడనని శ్రీ ఎ.సి. భరద్వాజ్ (మార్క్సిస్టు) తెలిపారు.

కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను క్రమబద్ధం చేయడానికి కేంద్ర రాష్ట్ర సంబంధాలని, శాశ్వత ఋణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని శ్రీ తిల్లాయ్ విల్లాన్ (డి. యం. కె) కోరారు.

గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయనిదే గ్రామీణప్రజలపై పన్నులువేసే హక్కు ఈ ప్రభుత్వానికి లేదని శ్రీ నాగరాజ మూర్తి (ప్రతిపక్ష కాంగ్రెసు) అన్నారు.

విదేశ సహాయంపై ఆధారపడడం అమితంగా ఉన్నదని, ఈవిధానానికి స్వస్తిచెప్పాలని శ్రీ నిరంజనవర్మ (జనసంఘం) అన్నారు.

స్వర్ణకారులకు పునరావాస పథకం

హైదరాబాద్, మే 13

సెక్షన్ 39 (4) క్రింద సర్టిఫికెట్‌గ్రాంట్ల కోసం దరఖాస్తులు పెట్టుకోని స్వర్ణకారుల కోసంగాను స్వర్ణకారులపునరావాస పథకాన్ని ఈ సంవత్సరం అమలులో ఉంచుతారు.

స్వర్ణకారుల పునరావాస పథకంకోసం రాష్ట్ర ప్రభుత్వాలకు రు. 20 లక్షల మొత్తం పంపాలని చేయబడింది.

ఈ పథకం మేరకు స్వర్ణకారుల బిడ్డలకు విద్యా, సాంకేతిక విద్యాసంగాలలో కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కల్పించవలసివుంది.

టి. నాగిరెడ్డిపై కేసులో సాక్ష్యాలు

హైదరాబాద్, మే 13

శ్రీ తరిమెల నాగిరెడ్డి పైనా, ఇంకా 67 మంది పైనా మోపిన కుట్ట కేసుకు సంబంధించి, 574 మంది సాక్ష్యులిచ్చిన గల ఒక జాబితాను పోలీసులు నగర ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్‌కు సమర్పించారు.

ఈ సాక్ష్యులలో, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఇ. ఎస్. పుష్పోత్తమన్, క్రైమ్ బ్రాంచ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. రామచంద్రరెడ్డి గారులు కూడా ఉన్నారు. వీరు కాక ఇంకా చాలమంది సబ్ ఇన్స్పెక్టర్లు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఇంకా తదితర పోలీసు అధికారులు, తహసీల్దారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రామాధికారులు కూడా ఈ కేసులో సాక్షులుగా ఉన్నారు.

నాగిరెడ్డి అదికారులపై ఆరోపించిన ఈ కేసు మే 21 నాటికి వాయిదా వేయబడింది.

కుట్రకేసులోని ముద్దాయికి బెయిల్

హైదరాబాద్, మే 13

తరిమెల నాగిరెడ్డి అదికారులపై మోపిన 'కుట్రకేసు'ను విచారిస్తున్న స్పెషల్‌కోర్టు ఆ కేసులో ఒకానొక ముద్దాయి అయిన వి. వెంకటరెడ్డికి బెయిల్ మంజూరుచేసింది తమ కూతురు వివాహానికి హాజరు కావాలని వెంకటరెడ్డి బెయిల్‌కు దరఖాస్తు పెట్టుకున్నారు. అదే కేసులోని మరో తొమ్మిది మంది ముద్దాయిలు పెట్టుకున్న బెయిల్ దరఖాస్తులను స్పెషల్ కోర్టు త్రోసిపుచ్చింది.

ప్రస్తుతం బెయిల్ పొందిన వి. వెంకటరెడ్డి రు. 5 వేలకు సెక్యూరిటీ బాండును కోర్టులో అందచేయడమేకాక, ఆయన తమ పుత్రుడు మరో యిద్దరు వ్యక్తులు కూడా అంతే మొత్తంకు హామీ పత్రాలనిచ్చారు.

ఇరువురి నక్సలైట్ల హత్య

జోతేదార్ల అనుయాయులచే

కలకత్తా, మే 13

24 పరగణాజిల్లా, గోనాం గ్రామంలో జోతేదార్ల అనుయాయులు గతరాత్రి ఇద్దరు నక్సలైట్లను హత్యచేశారని నెడిక్కడచేసిన అధికారవార్తలద్వారా తెలిసింది.

నక్సలైట్లు, విద్యార్థులతోనహా కలసి ఒక జోతేదారుపైన దాడి చేసిన పరిణామంగా వారు హత్యచేయబడ్డారని చెప్పబడుతున్నది.

ధృవీకరించబడినవార్తలనుబట్టి, ఆ జోతేదారును నక్సలైట్లు హత్య చేశారని కూడా తెలియవచ్చింది.

సాంకేతిక యూనివర్శిటీ ఏర్పాటుకై సిఫారసు

హైదరాబాదు, మే 12

సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యాన సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్ళ సమావేశం నేడు సిఫార్సు చేసింది.

గత రెండు రోజులుగా యిక్కడ జరిగి, నేటితో ముగిసిన యీ సమావేశం తీర్మానాలను సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ టి. ఆర్. దాస్ నేడు పత్రికలకు విడుదల చేశారు.

దేశంలో మారుతున్న అవసరాలకు తగినట్లుగా సాంకేతిక విద్యను మార్చడానికి వ్యవసాయ విశ్వ విద్యాలయం రూపొందిన మార్గాల ప్రాతిపదికపై సాంకేతిక విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం అవసరమని ఈ సమావేశం ఒకతీర్మానంలో పట్టుబడిందని శ్రీ దాస్ తెలిపారు.

ప్రతి వారిపెన్నో కళాశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులలో 50 శాతం మందికి మాత్రమే రు 75 లు స్టైపెండు యిచ్చి ఒక యేడాదిపాటు అనుభవ పూర్వకమైన శిక్షణ పొందేందుకు పారిశ్రామిక సంస్థలకు పంపాలని యీ సమావేశం సిఫార్సు చేసింది.

డిప్లొమా కోర్సులలో శిక్షణ, ప్రస్తుతం వున్నట్లు మూడు సంవత్సరాలు గాక నాలుగు సంవత్సరాలుండాలని ఈ సమావేశం సిఫార్సు చేసింది.

ఇడిక్కి వర్కర్లకు వారం రోజుల ఉచిత రేషన్

తిరువనంతపురం, మే 13

ఇడిక్కి ప్రాజెక్టుకు సంబంధించిన దాంపత్ర పని చేస్తున్న దాదాపు ఒక వేయి మంది కార్మికులకు వారం రోజుల ఉచిత రేషన్‌ను సరఫరాచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడు ప్రకటించారు.

ఈ ప్రాజెక్టు కంట్రాక్టును మృతిచెందిన సంస్థవల్ల పని పిలిచివేయబడింది.

తొలగిపోవున్న వివాది ఎదిష్కారానికి గాను ప్రతిపాదికనుకునికి రు. 75 శాతాన్ని కంగా చెల్లించేందుకు కంట్రాక్టు ఒప్పుకున్నారని, వారిని చెల్లించకపోయిందే కంట్రాక్టరు దివాలాతీయాడని ముఖ్యమంత్రికి చెప్పారు.

పని కొనసాగింపజేస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు విముక్తిదోడ్డు ఎదురిస్తున్నదని ఆయన అన్నారు.

జాతీయ అంతర్జాతీయ సమీక్షలకు
వారం వారం
విశాలాంధ్ర
రాజకీయ వార పత్రిక చదవండి

రామచంద్రపురం మున్సిపాలిటీ

టెండరు నోటీసు

రామచంద్రపురం మున్సిపాలిటికి సంబంధించిన యీ క్రిందివనులు చేయుటకు గాను రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి ది 1-6-1970 వ తేదీ సాయంత్రం గం. 4.00ల వరకు రామచంద్రపురం మున్సిపల్ సెక్రటరీ వారిచేగాని, వారి అనుమతిపొందిన వారిచేగాని తీసుకొనబడి అదేరోజు సాయంత్రం గం. 4.30 లకు అప్పటికి హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఆయా అయిటములు తెరువగానున్న షెడ్యూళ్ళ జరీదును ది 30-5-1970 వ తేదీలోగా చెల్లించి మున్సిపల్ మేనేజరుగారి వద్దనుండి టెండరు షెడ్యూళ్ళు పొందవచ్చును. ధరావత్తు సొమ్ములుకూడా ది. 30-5-1970 వ తేదీలోపుగా మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి తగు రసీదుపొంది టెండరుకు జతపర్చవలెను. ఇతర వివరములు మున్సిపల్ సూపర్‌వైజరు గారి వద్దనుండి ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

వ. నెం.	పని వివరం	షెడ్యూలు జరీదు	ధరావత్తు	ఎస్టిమేటు
		రు.	రు.	రు.
1.	ద్వారపూడి - ఉండూరు రోడు జంక్షను నుండి కాల్వవరకు ముచ్చిమిల్లి రోడ్డు స్పెషల్‌రిపేర్లు	5/-	1203/-	24 040/-
2.	కొత్తూరునుండి 0/4 ఫర్లాంగువరకు కొత్తూరు - నరసాపాద రోడ్డుకు స్పెషల్ రిపేర్లు	5/-	1242/-	24 834/-
3.	ద్వారపూడి - ఉండూరు రోడ్డుజంక్షను నుండి కచేరి దాటిరోడ్డువరకు సినిమా హాలు రోడ్డుకు జాయింటు	4/-	606/-	12,120/-
4.	కలంవారిపాలెం రోడ్డు స్పెషల్ రిపేర్లు	4/-	583/-	11,640/-
5.	ముచ్చిమిల్లి ఛానల్ గట్టునుండి రాజానగరం వరకు రోడ్డు చేయుట	3/-	416/-	8,320/-
6.	రత్నంపేట మెయిన్‌రోడ్డు వెడల్పుచేయుట. (రాజానగరి తోటవీధి)	5/-	826/-	16,520/-
7.	తాలూకా ఆఫీసు బిల్డింగు పెనుకవీధి రిపేర్లు	3/-	305/-	6,100/

(సం.) కె. ఏ. సూర్యనారాయణ,
మేనేజర్ అండ్ కార్యదర్శి, యిన్‌చార్జి.
రామచంద్రపురం మున్సిపాలిటి.

శ్రీ శ్రీ శ్రీ
వీర వేంకట సత్యనారాయణస్వామివారి
కళ్యాణ మహోత్సవము
ది 17-5-70 రాత్రి 2 గంటలకు

తూర్పుగోదావరిజిల్లా అన్నవరంలోని రత్నగిరిపై వేంచేసియున్న
శ్రీ శ్రీ శ్రీ వీర వేంకట సత్యనారాయణస్వామి వారి
కళ్యాణ మహోత్సవములు ది 16-5-70 మండి
22-5-70 వరకు వైభవముగా జరుపబడును

* భక్తుల సౌకర్యార్థమై అన్నవరం రైల్వేస్టేషన్‌నుండి దేవస్థానం క్షేత్రములకు రత్నగిరి కొండపైకి రైలుబస్సు అన్నివేళలయందును శ్రీ దేవస్థానం వారిచే బస్సులు నడుపబడును
* ఈ ఉత్సవములో ప్రతిదినము వేదపారాయణ, నాటకములు, హ

పిల్లలచదువులు
శ్రీ గిరిజాగైడున
3,4,5 తరగతులకు
ఉత్తమ పద్ధతిలో
అర్థమయ్యేటట్లు
నేడే మార్కెట్లో

నెలకు రు. 10/-
3 బాండ్ ఆల్‌వర్లు నేవల్ ఆపోన్ మోడల్-70 ట్రాన్సిస్టర్ రేడియో రైట్‌కలది
ధర రు325/-
నెలవారి రు.10/-బదులున చెల్లించి పొందవచ్చును.
ప్రతి పట్టణానికి, గ్రామానికి పంపబడుతుంది. స్టాకు తక్కువగా ఉన్నది. నేడే వ్రాయండి :
United India Corporation,
HALK.-52 (R-51) AMRITSAR.

ధరలు పెంచవద్దని సియాట్ టైర్లకంపెనీ మేనేజర్ విజ్ఞప్తి

విజయవాడ, మే 13

సియాట్ టైర్ల ధరలు పెంచవద్దని, కంపెనీ నిర్ణయించిన ధరల మేరకే అమ్మాలని సియాట్ టైర్ కంపెనీ జిల్లా మేనేజర్ శ్రీ ఆర్. శర్మ ఇక్కడ డీలర్లనుకోరారు.

సియాట్ టైర్ల డీలర్ల సమావేశంలో శ్రీ శర్మ ప్రసంగిస్తూ, కంపెనీ ప్రతిష్టకాపాడవలసినదిగానూ, నిర్మాణదారులకు కంపెనీ యెడల వుండే నమ్మకాన్ని కూడా రక్షించవలసినదిగా కోరారు. ప్రత్యేకించి బ్లాక్కుల టైర్ల ధర ఏ మాత్రం పెంచవద్దని విజ్ఞప్తి చేశారు.

కేంద్రప్రభుత్వంతో సంప్రతించి టైర్ల ధర నిర్ణయించబడినదనీ, సమ్మెలో వచ్చిన కొరతను అవకాశం చేసుకొని ధరలు పెంచవద్దని డీలర్లని ఆయన కోరారు.

త్వరలో టైర్ల ఉత్పత్తిని విస్తృతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ శర్మ చెప్పారు.

ప్రాంతీయ మేనేజర్ శ్రీ వి. కె. హరిగోపాల్ వందన సమర్పణ చేశారు.

విదేశీ వ్యాపార లోటు తగ్గుదల

న్యూఢిల్లీ, మే 12

విదేశీ వ్యాపారం లోటు 1969-70 లో గణనీయంగా తగ్గింది.

ఈ సంవత్సరం రు. 157 కోట్ల లోటు మాత్రం వున్నది. గత 14 సంవత్సరాలలో ఇంత తక్కువ లోటు రావటం యిదే ప్రథమం.

దిగుమతులు గణనీయంగా తగ్గిపోవటమే దీనికి కారణం. ముఖ్యంగా ఆహార పదార్థాల దిగుమతి తగ్గిపోయింది. అంతే గాకుండా కొన్ని ఎగుమతులు బాగా పెరిగాయి.

ఇదే విధమైన వ్యాపార ధోరణి కొనసాగితే, 1980-81 నాటికి ఎగుమతి దిగుమతులు సమానమవుతాయని అధికారులు విశ్వసిస్తున్నారు.

నాల్గవ ప్రణాళికపు మొదటిసంవత్సరంలో ఎగుమతుల అభివృద్ధిలో 7 శాతాన్ని పెంచాలని నిర్ణయించబడింది. అయితే యిది సాధ్యంకాలేదు.

ఈ సంవత్సరం మార్చిలో రు. 128.14 కోట్ల ఎగుమతులు జరిగాయి. అంటే 3.8 శాతం అభివృద్ధి మాత్రం జరిగింది.

1968-69లో రు. 1357 కోట్ల ఎగుమతులు మాత్రం జరిగాయి. 1969-70 లో రు. 1410 కోట్ల ఎగుమతులు జరిగాయి.

లక్నో విశ్వవిద్యాలయ పరీక్షల వాయిదా

లక్నో, మే 12

లక్నో విశ్వవిద్యాలయ పరీక్షలను వాయిదా వేసినట్లు విశ్వవిద్యాలయ అధికారులు నేడు ప్రకటించారు. పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కావలసి వుంది.

పరీక్షల నిర్వహణను బహిష్కరించాలని ఉపాధ్యాయుల అసోసియేషన్ నిర్ణయించటంతో పరీక్షలు వాయిదావేశారు.

ఆకాశవాణి కళాకారులకు సౌకర్యాలు

న్యూఢిల్లీ, మే 12

ఆకాశవాణి కళాకారుల తీసుకోళ్లను కొన్నింటిని అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

రిటైర్ అయ్యేవారికి కొన్ని సౌకర్యాలు కలుగ చేసింది. వారి ప్రతిభా విశేషంపై సర్వీసును పొడిగించవచ్చు.

వేతన సంఘంలో ఆకాశవాణి కళాకారులను చేర్చవచ్చో లేదో నిర్ణయించవలసినది వేతన సంఘమేనని, సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా చెప్పారు. వేతన సంఘ కార్యదర్శి, సమాచారశాఖ కార్యదర్శి యీ నిర్ణయాన్ని గూర్చి చర్చిస్తున్నారు.

ఆ కళాకారులకు తాత్కాలిక సహాయ మిచ్చే విషయమై పరిశీలన జరుగుతున్నదని సమాచారశాఖ స్టేట్ మంత్రి శ్రీ గుజ్రాల్ అన్నారు.

రైళ్ళలో రిజర్వేషన్ పద్ధతుల మెరుగుకు చర్యలు

న్యూఢిల్లీ, మే 12

రైల్వే స్టేషన్‌లలో రిజర్వేషన్ పద్ధతులను మెరుగుపరచడానికి, చిన్నచిన్న దొంగతనాలను నివారించి నష్టపరిహారం చెల్లింపులను తగ్గించడానికి రైల్వే మంత్రిత్వశాఖ త్వరలో కొన్ని చర్యలు తీసుకోనున్నది.

జోనల్ రైల్వేల ఫీఫ్ అకౌంట్సు అధికారులు, ఆర్థిక సలహాదారుల సమావేశంలో రైల్వే శాఖ మంత్రి శ్రీ నందా పై విషయాన్ని వెల్లడించారు. రిజర్వేషన్ పద్ధతులలో అనేక లుంకశోధాలు జరుగుతున్నాయని అన్నారు. ఈలాంటివన్నీ తగవకలను చూస్తూ నిస్సహాయంగా వూరుకోరాదని అన్నారు.

ప్రాయోగికంగా, ఒక పద్ధతిని ప్రవేశపెట్టాలని శ్రీ నందా ప్రతిపాదించారు.

రిజర్వేషన్ చార్టును స్టేషన్‌లలో ప్రముఖంగా ప్రదర్శించాలని, మొత్తం ఎన్ని సీట్లు వున్నాయి, రిజర్వేషన్ చేయబడిన సీట్లు, బెర్తులు ఎన్ని అన్న విషయాన్ని చార్టులో సూచించాలని శ్రీ నందా సూచించారు.

బీహార్‌లో భూ సంస్కరణల అమలు

పాట్నా, మే 12

జంషెడ్‌పూర్‌లోని స్టీల్‌సిటీ, చుట్టుపక్కల ప్రాంతాలలో కూడిన జాతా జమీందారితో సహా హోల్డింగ్స్‌లో భూసంస్కరణల అమలును బీహారులోని అన్ని పాలక పార్టీల సమన్వయ కమిటీ నేడు ధృవీకరించింది.

జాతాసగల జమీందారీహక్కులను రద్దు చేస్తూ ఒక బిల్లును బీహారు శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్టు రెవిన్యూమంత్రి శ్రీ చంద్ర శేఖర్‌సింగ్ చెప్పారు.

ప్రస్తుతం వున్న భూముల గరిష్ట పరిమితిని యింకా తగ్గించి, మిగులు భూములను పేదలకు పంచిపెట్టవలసిందిగా భూ సంస్కరణల సంఘం చేసిన సిఫార్సును కూడా సమన్వయ కమిటీ ధృవీకరించింది.

జమీందారీ దట్టాన్నుండి చిన్న కాడు రైతులను మినహాయించ వలసిందిగా చేసిన సిఫార్సును కూడా సమన్వయ సంఘం ఆమోదించింది.

విజయవాడ సినీ ప్రేక్షకులకు
ముఖ్య గమనిక !
ముందు నిర్ణయం ప్రకారం
విజయవాడ * వినోదాలో
కోటీశ్వరుడు
ఈ నెల 14 వరకు మాత్రమే
15-5-70 శుక్రవారం నుండి
[మ్యాట్నీ లో]
విజయవాడ * రాజకుమారిలో
ప్రదర్శించబడుతుంది !
ఆంధ్రదేశంలోని
అన్ని ముఖ్య కేంద్రాల్లో
రికార్డు కలెక్షన్లతో
నడుస్తోంది !
పూర్ణా రిలీజ్

కావలెను
"రేపటి మనుష్యులు"అను సాంఘిక చిత్రంలో నటించుటకు ఉత్సాహవంతులయిన నూతన నటీనటులు కావలెను.
ఇంటర్వ్యూ సెలక్టయినవారికి ప్రయిన్‌ఫార్జీలు ఏర్పాటుచేయబడును. వివరములకు తత్క్రింది చిరునామాకు రు.2.00(రెండురూపాయలు) M.O. చేయవలెను.
మేనేజర్,
శ్రీ గజలక్ష్మి మూవీస్,
గోగావారివీధి, ఏలూరురోడ్, విజయవాడ-2 (A.P)

రేపే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం
విజయవాడ వినోదా
నెల్లూరు న్యూటాకీ
గుంటూరు విజిల్మీ
తెనాలి స్వరాజ్‌టాకీస్
మచిలీపట్నం దుర్గామహాల్
గుడివాడ శరత్‌టాకీస్
ఏలూరు కేసరిపిక్చర్‌ప్యాలెస్
భీమవరం గోవర్ధన
రాజమండ్రి అప్సర
కాకినాడ క్వీన్
పిఠాపురం రామకృష్ణా
విజయనగరం అలంకార్
అమలాపురం రామా
శ్రీకాకుళం రామకృష్ణా
తణుకు రాయలాటాకీస్
హైదరాబాద్ బసంత్
సికింద్రాబాద్ రాజేశ్వరి
వరంగల్ రాజరాజేశ్వరి
ఖమ్మంమెట్టు సుందరటాకీస్
కర్నూలు నేతాజీ[సౌత్ థియేటర్]
చిత్తూరు పుతాప్
తాడేపల్లిగూడెం..ప్రభాత్
మామంచి అక్కయ్య
నిర్మాత కళానందమోహన్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం వి.రామచంద్రరావు
ఆంధ్రా-పిక్చర్స్
జయలక్ష్మీ పిక్చర్స్
కైజాం త్రిపద్మా పిక్చర్స్
మైనాక్ సుధాచిత్ర
JAYALAKSHMI
నిజామాబాద్ — ప్రభాత్ టాకీస్
కడప — రహత్ టాకీస్
షోలాపూర్ — వీణా చిత్రమందిర్

సిండికేటు కార్యవర్గ సమావేశ తేదీల మార్పు

గుజరాత్‌లో ఏర్పడిన పరిణామాల దృష్ట్యా

న్యూఢిల్లీ, మే 13

స్వతంత్ర, జనసంఘాలతో కేంద్ర సిండికేటు నాయకత్వం అనుసరించే ఐక్యతా విధానంపై గుజరాత్ సిండికేటుకాంగ్రెస్, తిరుగుబాటు చేసిన దృష్ట్యా, కేంద్ర సిండికేటు కార్యవర్గం ముందుగా సమావేశం కావాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది.

ఈ నెల చివరివారంలో జరపాలని నిర్ణయించుకున్న కార్యవర్గ సమావేశం, పైన పేర్కొన్న కారణం మూలంగా ఒక వారం ముందుగా జరగబోతోంది. అయినప్పటికీ, సిండికేటు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఢిల్లీ చేరగానే కార్యవర్గ సమావేశం ఎప్పుడు జరిగేదీ తుది నిర్ణయం జరుగుతుంది. కార్యవర్గ సమావేశాన్ని ముందుగా జరపవలసిన పరిస్థితి ఏర్పడిందని, నిజలింగప్ప దిరునామా అభించనందున, మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్‌కు సిండికేట్ కార్యాలయం నుండి సమాచారం అందజేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

మైసూరు రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో సంభవించిన ఓటమి కంటే, గుజరాత్ సమస్య సమావేశం ఎజెండాలో ప్రధానాంశంగా వుంటుందని భావించబడుతోంది.

సిండికేటు కేంద్ర నాయకత్వం స్వతంత్ర, జనసంఘాలతో అనుసరించే ఐక్యతా విధానంపట్ల ఏర్పడిన అసంతృప్తి గుజరాత్ మంత్రివర్గంలోకి కూడా వ్యాపించినట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలియవస్తోంది. కేంద్ర నాయకత్వం అనుసరించే ఈ విధానాన్ని వ్యతిరేకించేవారిలో నుమారు అరడజను మంది మంత్రులు కూడా చేరినట్లు తెలుస్తోంది.

స్వతంత్ర, జనసంఘంతో మైత్రికి స్వస్తి చెప్పాలనే డిమాండ్‌ను ముఖ్యమంత్రి హితేంద్రదేశాయ్ బొరవ ఆధారంగా, సిండికేట్ రాష్ట్ర శాఖ, మంత్రివర్గ విభాగం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలుస్తోంది.

ఈ సమస్యపై తీసుకోవలసిన నిర్ణయం విషయంలో సిండికేటు కేంద్ర నాయకత్వం తీవ్ర పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. (ఐ. పి. ఏ.)

తిరువనంతపురంలో ఆర్. యస్. పి. కేంద్ర కమిటీ సమావేశం

తిరువనంతపురం, మే 13

రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశం మే 24 వ తేదీ నుండి నాలుగు రోజులపాటు యిక్కడ జరుగుతుంది. శ్రీ సి. అచ్యుతమీనన్ మంత్రివర్గం క్రిందవున్న కేరళ ప్రభుత్వం పట్ల అనుసరించే విధానంపై తుది నిర్ణయం తీసుకోవాలనే లక్ష్యంతో యీ సమావేశం ఏర్పాటు చేయబడుతోంది.

ఆర్. ఎస్. పి. రాష్ట్రశాఖ ఈసమస్యపై ఈ నెల 8, 9 తేదీలలో చర్చలు జరిపింది.

అచ్యుతమీనన్ నాయకత్వానగల ఐక్య సంఘటన మంత్రివర్గాన్ని బలపరచడం కొనసాగించాలని రాష్ట్ర శాఖలో అభిప్రాయం వెల్లడి అయినట్లు తెలుస్తోంది

కేంద్ర కమిటీ సమావేశానికి ముందుగా మే 23 వ తేదీన రాష్ట్ర శాఖ సమావేశమౌతుంది

కేరళ మంత్రివర్గంలో పాల్గొనాలా వద్దా అనే సమస్యపై రాష్ట్ర కమిటీ జరిపిన చర్చల్లో స్పష్టమైన వైఖరి తీసుకోలేదు. ఐక్యసంఘటన సమన్వయ కమిటీలో ఉన్నంత మాత్రాన ఆర్. యస్. పి. పటిష్టవంతమైన పాత్ర నిర్వహించలేదని ఒక వర్గం, వర్తమాన దశలో మంత్రివర్గంలో పాల్గొనరాదని మరొక వర్గం అభిప్రాయం వ్యక్తం చేశాయి. (ఐ. పి. ఏ.)

ITC
నూతన చిహ్నం—నవ శకం
60 సంవత్సరాల క్రితం ఐటిసి ఇండియాలో పొగాకు పరిశ్రమకు పునాది వేసింది ఐటిసి చరిత్రయే భారతీయ పొగాకు పరిశ్రమ చరిత్ర
వర్జీనియా పొగాకును పండించడం, దానిని మన దేశపు ఎగుమతులలో ఒక ముఖ్యాంశముగా అభివృద్ధి చేయడం, నాణ్యమైన ఉత్పత్తులను సాగించడం, గ్రామీణ ప్రాంతానికి వ్యాపారాన్ని విస్తరింపచేయడం, అను వంశీక పరిశ్రమలను వృద్ధి చేయడం, ఆత్మవిశ్వాసాన్ని చేకూర్చి స్వయం సమృద్ధిని సాధించడం—ఇదే ఈ పరిశ్రమ చరిత్ర
ఐటిసి గతంలో సాధించిన అత్యుత్తమ అంశాలను భవిష్యత్తుకు అందచేస్తుంది
ఈ నూతన చిహ్నం ఈ పరిశ్రమలో మా నాయకత్వానికీ, కొనుగోలుదారు వెచ్చించే డబ్బుకు సరియైన విలువను అందచేయడంలోనూ, సరుకు నాణ్యత పెంచడానికి నూతన శాస్త్ర పద్ధతులు అందించడంలోనూ, శాస్త్ర పరిశోధన ద్వారా పరిశ్రమను వృద్ధిపరచడంలోనూ, ముందంజ వేయడానికి అధునాతన పద్ధతులపై ఇతోధిక ప్రమాణాలను సాధించడంలోనూ మా దృఢ సంకల్పానికి ప్రతిబింబమే ఈ చిహ్నం
ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
నాటి చరిత్రకారులే - నేటి నాయకులు 1910 - 1970

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : పమురువల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4